ఎంఇఒలను యథాస్థానంలో కొనసాగించాలి : ఫ్యాప్టో

కడప అర్బన్ : ప్రస్తుతం ఎంఇఒ-2 కు జరుగుతున్న ఉద్యోగోన్నతుల్లో ఎంఇఒ-1లను యథాస్థానంలో కొనసాగించాలని ఫ్యాప్టో జిల్లా నాయకులు పాలెం మహేష్ బాబు, పి.రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం డిఇఒ రాఘవరెడ్డిని ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998 నుంచి ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్ ఉండాలని సంఘాలు నిశిత అభిప్రాయంతో ఉన్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను సాధించడానికి కోర్టు పరిధిలోకి వెళ్లిన సందర్భంగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన కోసం వివిధ ఉపాధ్యాయ సంఘాలు కూడా కోర్టులో కేసులు వేశాయని తెలిపారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంఇఒ-1 పోస్టులలో మాత్రమే గవర్నమెంట్ వారికి ఇస్తామని చెప్పారని తెలిపారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఎంఇఒలందరూ యథాస్థానంలోనే కొనసాగించాలని ఫ్యాప్టో పక్షాన కోరుతున్నట్లు చెప్పారు.

కొండెక్కిన కోడి

కోడి ధర కొండెక్కింది. కోడితో సమానంగా కూరగాయలు, పప్పు దినుసుల ధరలు పోటీపడి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రోజురోజుకూ చికెన్, కూరగాయలు, పప్పుదినుసుల ధరలు మూకుమ్మడిగా పరస్పరం అంద నంత ఎత్తుకు చేరుకున్నాయి. చికెన్ ధర పెరిగిన నేపథ్యంలో పప్పుదినుసుల వైపు మళ్లుదామనుకుంటే ధరాఘాతం దెబ్బకు సామాన్యుడు కుదేలవుతున్నాడు. శాఖాహారం వైపు మళ్లుదామనుకుంటే కూరగాయల ధరలు షాక్ కొడుతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. కంది పప్పు ధర కిలో రూ.180, చికెన్ ధర రిటైల్ మార్కెట్‌లో రూ. 290, టమోటా రూ.40 నుంచి క్యారెట్ రూ.78 వరకు పలుకుతోంది. చికెన్ ధరలతో పప్పుదినుసులు, కూరగాయల ధరలు సమానంగా పెరుగుతుండడంతో సామాన్యులకు పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. ఇటీవలి అకాలవర్షాకు ముందు వరకు కిలో చికెన్ రూ.155 పలికింది. తుఫాన్ సంభవించినప్పటి నుంచి వేడిమి తీవ్రత గణనీయంగా పెరగడంతో చికెన్ ధర అమాంతం పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

కిలో చికెన్ రూ.290-సామాన్యునికి ధరాఘాతం

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

జిల్లాలో చికెన్ ధర రోజురోజుకు పైపైకి పెరుగుతోంది. కడప, ప్రొద్దుటూరు, రాజంపేట ప్రాంతాలను మినహాయిస్తే ఎక్కడా కోళ్లఫారాలు కనిపించడం లేదు. ఇటీవలి అకాలవర్షాలు కోళ్ల ఫారాలపై ప్రభావం చూ పించినట్లు తెలుస్తోంది. అకాల వర్షాల ధాటికితోడు వేడిమి తీవ్రత 45 డిగ్రీల వరకు పెరగడంతో లక్షలాది కోళ్లు మృతి చెందడం చికెన్ ధరల పెరుగుదలకు కారణమని తెలుస్తోంది. దీంతో దిగుమతులు అనివార్యంగా మారినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో జిల్లాలో చికెన్ వినియోగం పెరుగు తున్న నేపథ్యంలో మదనపల్లి, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి దిగు మతి చేసుకోవాల్సి వస్తోంది. సుగుణ, వెంకోబ్ వంటి సంస్థల నుంచి చికెన్ వ్యాపారులు కొనుగోళ్లు చేస్తున్నారు. వేసవి తాపం తీవ్ర తకు సు మారు 20 శాతం కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. కొనుగోలు చేసిన కోళ్లు వేసవి తీవ్రతకు బరువు పెరగలేదు. సహజంగా బాయిలర్, నాటు కోళ్లను 45 రోజులపాటు పెంచితే రెండు కిలోల వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుత వేసవి పరిస్థితుల్లో కిలో పెరుగుదల కూడా కనిపించడం లేదనే వాదన వినిపిస్తోంది. ఈఏడాది వేసవిలో 45 డిగ్రీల వరకు జిల్లాతోపాటు తెలంగాణా, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో గణనీయంగా పెరిగింది. ఫలితంగా కోళ్ల దిగుబడులు గణనీయంగా తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తోంది. పట్టణ అవసరాలకు సరిపడా బాయిలర్ కోళ్లు అందు బాటులో లేవు. దీనికితోడు పల్లె ప్రాంతాల నుంచి డిమాండ్ పెరగడంతో ధరలకు రెక్కలొ చ్చినట్లు తెలుస్తోంది. నాటుకోళ్లు పల్లెసీమలకు పరి మితం కావడం తెలిసిందే. ఒకవేళ నాటు కోడి మాంసాన్ని కొనుగోలు చేద్దామను కుంటే నాటుకోడి చికెన్ కిలో రూ.650పైగా పలుకుతోంది. దీంతో పల్లె ప్రాంతాల వాసులు సైతం బాయిలర్ కోళ్ల మాంసంపైనే అధికంగా ఆధార పడుతున్నారు.

చికెన్ ధరలు ఆకాశమే హద్దుగా పెరుగుతుండడం ఆందోళన కలి గిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో మార్కెట్లో కూరగాయల, పప్పు దినుసుల ధరలూ అమాంతంగా పెరిగిపోయాయి. టమోటా, మిరపకా యలు మొదలుకుని బీట్‌రూట్, క్యారెట్ వరకు రూ.40 నుంచి 78 రూ పాయలకుపైగా పలుకుతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఉదాహర ణకు కిలో కందిపప్పు ఎన్నడూ లేని రీతిలో సుమారు రూ.180 పలుకు తోంది. మాంసాహారంతో శాఖాహారం ధరలు పోటీపడుతున్న నేపథ్యంలో సామాన్యునికి పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరి స్థితుల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి ధరల పెరుగుదలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందే హం లేదు.

'ట్రూఅప్' భారాలు ఉపసంహరించుకోవాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్

విద్యుత్ ట్రూ ఆఫ్ ఛార్జీల బారాలు ఉపసంహరించుకోవాలని, సరు బాటు పేరుతో ప్రజలపై బాదుడు ఆపా లని, స్మార్ట్ మీటర్ల పేరుతో లక్షల కోట్లు ప్రజలపై భారాలు వేసే విద్యుత్ సంస్కరణల బిల్లు 2022 రద్దు చేయాలని, రూ. 18 లక్షల వ్యయంతో పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం పాత బస్టాండ్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో నగర కమిటీ సభ్యులు పి.చంద్రారెడ్డి అధ్యక్షతన విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గాలి, నీరు తర్వాత విద్యుత్ ప్రజల నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. 1948 నుంచి విద్యుత్ కంపెనీ చట్టం, విద్యుత్ బోర్డు ఏర్పడి నో లాస్, నో గేయిన్ విధానంతో ప్రజలకు విద్యుత్ సౌకర్యాలు, సేవా దక్పథంతో అందించాలని, మన దేశ రాజ్యాంగ నిర్మాతలు, సేవకులైన పాలకులు, ప్రభుత్వాలు నిర్ణయించారన్నారు. ప్రయివేట్ ఆపరేటర్ల ప్రయోజనాల కోసం 2003 సంవత్సరంలో విద్యుత్తు చట్ట సంస్కరణలు, పాలకులు స్వప్రయోజనాల కోసం తెచ్చారన్నారు. 2021లో ట్రూ ఆఫ్ ఛార్జీలతో రూ.3,669 కోట్లు ప్రజల నుంచి ప్రభుత్వాలు వాడిన విద్యుత్ కన్నా ఎక్కువగా వసూలు చేశారన్నారు. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విధానం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిందని వారు విమర్శించారు. 2022 ఒక్క సంవత్సరంలోనే రూ.14 వేల కోట్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలు నుంచి వసూలు చేశారన్నారు. పాలకులే నేర స్తులుగా మారుతున్న వైనం దేశంలో అలుముకుని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆదాని, అంబాని కార్పొరేట్ కంపెనీలు విద్యుత్తు రంగాన్ని కైవసం చేసుకుని, కార్పొరేట్ సంస్థల కనుసన్నల్లో విద్యుత్తు రంగాన్ని పెట్టుకుని, 80 శాతం, 90 శాతం శాతం లాభాలను ఆర్జించడానికి, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి ఎన్నికల ప్రయోజనాల కోసం ప్రజా సంపదను, ప్రజాధనాన్ని, ప్రజా ప్రయోజనాలను, తాకట్టు పెడుతోందని తెలిపారు. 2023లో ప్రజలపై రూ. 3083 కోట్ల అదనపు భారం వినియోగదారులపై పడిందన్నారు. ఫిక్స్‌డ్, కస్టమర్, సర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వాలు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయని తెలిపారు. సదస్సులో సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, ఎస్.ఫరూక్ హుస్సేన్, ఎస్.జమీల, డి.ఎం.ఓబులేసు ప్రసంగించారు. కార్యక్రమంలో గోవిందు, జమీల, మహబూబ్ తార, శంషాద్, కామేశ్వరి, రామేశ్వరి, ఖాజాబీ, జిలాన్, వెంకటసుబ్బయ్య, విజయ్, కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను రక్షించడంలో కేంద్రం విఫలం

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న పఠాన్ మహమ్మద్ అలీఖాన్

దేశంలోని ఉత్తరాఖండ్ మణిపూర్ రాష్ట్రాలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో హిందుత్వ మతోన్మాదం పేరిట అసాంఘిక శక్తులు, అరాచక సమూహాలు, అల్లరి మూకలు స్వైర విహారం చేస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాఖండ్ మణిపూర్ రాష్ట్రాల ప్రజలను రక్షించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉత్తరాఖండ్ అదే పార్టీ ప్రభుత్వం సంయుక్తంగా కుట్రకు పాల్పడి అక్కడి ముస్లిములను అణచివేసే చర్యలు చేపడుతున్నాయని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఇటీవల హిందుత్వం పేరుతో అల్లరి మూకలు, అసాంఘిక శక్తులు కలగలిపిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బిజెపి గుండాలు ముస్లిముల ఇళ్లు, వాణిజ్యసముదాయాలపై దాడులకు తెగ బడ్డారని వాపోయారు. ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఓబిసి కడప జిల్లా చైర్మన్ చిన్న కులయప్ప ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు సూర్యం పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లైఫ్ జిమ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి- కడప అర్బన్



మాట్లాడుత్ను మేయర్ సురేష్‌బాబు

డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిట్నెస్ లైఫ్ జిమ్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మేయర్ సురేష్ బాబు కోరారు. ఆదివారం పాత బస్టాండ్ సమీపంలోని బిగిసి సెల్ షాపు పైన ఏర్పాటుచేసిన సెంటర్‌ను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వయసుల వారు ఆరోగ్యంగా ఉండాలంటే ఫిజియోథెరపిస్టుల పర్యవేక్షణలో జిమ్ చేయడం మంచిదని తెలిపారు. కొత్త టెక్నాలజీతో సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. వైసిపి నాయకులు అహమద్ బాషా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి వ్యాయామం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కోచ్ మస్తాన్ మాట్లాడుతూ వెయిట్ లాస్ కావాలంటే పద్ధతి ప్రకారం డాక్టర్ల పర్యవేక్షణలో తగ్గిస్తామని తెలిపారు. జిమ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక సమయం కేటాయించామని, నిపుణులైన ప్రత్యేక కోచ్‌లు ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సుభాన్ బాషా, ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్, హాయ్ హబీబా విద్యా సంసల అదినేత లయన్ పఠాన్ అక్బర్ ఖాన్, నావిద్, జమీల్, ముస్తాక్, అఖిల్, పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

కడప అర్బన్ : సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) నగర అధ్యక్షులు సుంకర రవి డిమాండ్ చేశారు. ఆదివారం పాతమున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని కొనియాడిన ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని కోరితే పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. వెంటనే రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డ్రైవర్ల కమిటీ అధ్యక్షులు శ్రీధర్‌బాబు, ప్రధాన కార్యదర్శి సుంకర కిరణ్‌కుమార్, కంచుపాటి శ్రీరామ్, వడ్లపల్లి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

బదిలీల తేదీ మార్పును నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి - కడప అర్బన్

నిరసన తెలియజేస్తున్న ఎన్‌జిఒలు

కడప రీజినల్ వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఈనెల 22 నుంచి బదిలీలను నిర్వహించడాన్ని ఎపి ఎన్‌జిఒలు నిరసిస్తూ ఆదివారం రీజినల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు బి.శ్రీ నివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవి కుమార్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాపితంగా సోమవారం నుంచి కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కడప రీజియన్‌లో మాత్రంపై అధికారులు ఆదేశాలు లేకున్నా వాయిదా వేయడం సరికాదని చెప్పారు. కార్యాలయంలో ఆర్‌డి డాక్టర్ అనిల్ కుమార్ ఆఫీస్‌లో లేకపోవడంతో వాయిదా వేశామని సమాధానం ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. విషయాన్ని ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె. వి. శివారెడ్డి కి దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేయాలని కోరమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలపులయ్య, రాజశేఖర్, జయలక్ష్మి, నరసింహ రెడ్డి, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్ రెడ్డి, రాయచోటి అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి డి. వెంకటేశ్వరరెడ్డి, ప్రొద్దుటూరు అధ్యక్షులు రఘురామారెడ్డి, కార్యదర్శి రామసుబ్బాయ్య, కమలాపురం అధ్యక్షులు, నాగలక్ష్మి రెడ్డి, రత్నం,రాజు, మహా బాషా, పద్మనాభం, వెంగలరావు, ఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

రక్తదాతలకు సన్మానం

ప్రజాశక్తి - కడప అర్బన్

రక్తదాతలతో ముఖ్య అతిథులు, నిర్వాహకులు

ఖూన్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యం.తారిక్ అలీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఆదివారం మరియాపురం ఎస్‌బి కాలనీలో ఉన్న పీస్ స్కూల్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఐపీయల్, రంజీ క్రీడాకారుడు పి.విజయ కుమార్, పీస్ స్కూల్ అధినేత సయ్యద్ గౌస్ పీర్, ఎంఎం ఆస్పత్రి ఎఒ ఫరీద్ బాషా, బోగ పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ మేనేజింగ్ పార్టనర్ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. వీరు రక్తదాతలను శాలువతో సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు ఖున్ కా రిస్తా చేస్తుందని తెలిపారు ఖూన్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యం.తారిక్ అలీ మాట్లాడుతూ తమ సంస్థ సమాజ సేవలో భాగంగా 100 మంది రక్తదాతలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖున్ కా రిస్తా ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు ఉపయోగపడటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తౌసిఫ్, ఖూన్ కారిష్టా సభ్యులు అంజద్, సమి, అబూబకర్, ఖాదర్, దస్తగిరి, ఫజల్, గౌస్ రక్తదాతలు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశానికి నోటిఫికేషన్

కడప : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్రాలలో 2023 - 24 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశానికి యూనివర్సిటీ నోటి ఫికేషన్ విడుదల చేసినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. చెన్నకేశవరెడ్డి తెలిపారు. డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ తో పాటు పీజీ కోర్సులలో ప్రవేశాలకు జులై 31వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు మరిన్ని వివరాలకు కేంద్రంలోని 7382929603 నంబరుకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చన్నారు.

అవగాహనతోనే ఉన్నత శిఖరాలు

వ్యక్తిత్వ వికాసంతోనే సమాజాభ్యుదయం
వైఎస్ఆర్ స్పోర్ట్స్‌స్కూల్ ప్రవేశాలకు ఆహ్వానం
త్వరలో 'ఆడుదాం ఆంధ్రా' ఎంపికలు
స్టెప్ సిఇఒ సాయిశ్రీగ్రేస్ వెల్లడి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అవగాహనే అద్భుత విజయాలకు సోపానం. దీనికి విలువలు జత కలిసిన విజయాలు అజరామరమని చరిత్ర రుజువులు చూపు తోంది. ఇటువంటి విజయాలకు అవేర్‌నెస్, కెరీర్ గైడెన్స్ సోపానాలుగా నిలుస్తున్న నేపథ్యంలో 17 నుంచి 35 ఏళ్లు వయస్సు కలిగిన యువజనులను సరైన దిశగా నడిపించే బృహత్తర కర్తవ్యాన్ని స్టెప్ శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవేర్‌నెస్, కెరీర్ గైడెన్స్ పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతోంది. వీటితోపాటు క్రీడాకారుల ప్రదర్శనలు, ఆడుదాం ఆంధ్రా వంటి క్రీడల పోటీలను సచివాలయాల దగ్గర నుంచి నేషనల్ స్థాయి వరకు తీసుకెళ్తే ప్రయత్నం చేపడుతు న్నామని పేర్కొంటున్న స్టెప్ సిఇఒ సాయిశ్రీగ్రేస్‌తో ప్రజాశక్తి ముఖా ముఖి...

స్టెప్ కార్యక్రమాల గురించి వివరించండి?

జిల్లాలోని యువతకు ఎంచుకున్న రంగాల పట్ల స్పష్టత కల్పించడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం. దీంతోపాటు వారికి అవేర్‌నెస్ కలిగించడం, కెరీర్ గైడెన్స్ పట్ల అవగాహన పెంచడం, జాతీయ, అంతర్జాతీయ యువజనోత్సవాలతోపాటు సుమారు ఐదు రకాల క్రీడలను గ్రామీణ స్థాయి నుంచి నిర్వహించడంపై దృష్టి సారించాం. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా వంటి పోటీలను నిర్వహించే అవకాశం ఉంది.

కెరీర్‌గైడెన్స్ ప్రోగ్రామ్స్ తీరుతెన్నుల గురించి తెలపండి?

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న తొమ్మిది, పదవ తరగతి పిల్లలకు అవేర్‌నెస్, కెరీర్‌గైడెన్స్ వంటి అంశాల్లో నిష్ణాతులైన వృత్తి నిపుణులతో అవగాహన కార్యక్రమాలకు చేపట్టా ం. ప్రతి నెలా నాలుగు చొప్పున కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంది. ఆమేరకు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. గత నెలలో దిశా చట్టం పట్ల నాలుగు అవగాహనా కార్యక్రమాలు సైబర్ క్రైమ్ అంశాల పట్ల రెండు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

కెరీర్ గైడెన్స్ పట్ల స్పందన ఎలా ఉంది?

ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఇందులో ఇంటర్ తర్వాత ఎంచుకోవాల్సిన కోర్సుల పట్ల అవగాహన కల్పించడం, గ్రూప్స్ పరీక్షలు, సివిల్స్, బ్యాంకింగ్ ఎగ్జామ్స్ వంటి అంశాల పట్ల స్పష్టత కలిగించడం జరుగుతోంది.

యూత్ క్లబ్‌ల ప్రాధాన్యత గురించి తెలపండి?

యూత్ ఫెస్టివల్స్‌లో ఉత్సాహవంతులైన క్రీడాకారులను గుర్తించి యూత్‌క్లబ్స్ ఏర్పాటు చేశాం. వీటి ఆధారంగా క్రీడల నిర్వహణను జయప్రదం చేపడుతున్నాం. 2022 డిసెంబర్‌లో అన్నమ య్య జిల్లా తరుపున కత్తిసాము, పెయింటింగ్, కడప జిల్లా తరుపున మిమిక్రీ విభాగాల తరుపున క్రీడాకారులను నేషనల్ లెవెల్‌కు పంపించడమైంది.

సిఎం కప్ ఎంపికల్లో విజేతలెవరు?

ఈయేడాది మే ఒకటి నుంచి ఐదవ తేదీ వరకు తిరుపతిలో సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించాం. మండల, అసెంబ్లీ, డిస్ట్రిక్స్ లెవెల్ నుంచి స్టేట్ లెవెల్ వరకు పోటీలను నిర్వహించడమైంది. ఇందులో జిల్లా తరుపున ఉమెన్ ఫుట్‌బాల్ క్రీడాకారులు స్టేట్‌ఫస్ట్‌గా నిలిచారు. మొత్తం 10 అవార్డుల్లో తొమ్మిది విభాగాల్లో అవార్డును సాధించారు.

సమ్మర్ క్యాంప్‌ల నిర్వహణ ఎలా ఉంది?

వేసవిలో 35 సమ్మర్ క్యాంపులు నిర్వహించాం. ఈమేరకు సమ్మర్ క్యాంపులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడమైంది. మెటీరియల్స్ కోనుగోలు దగ్గర నుంచి నిపుణులకు హానరోరియం వంటి చెల్లింపులు చేయాల్సి ఉంది. నిధుల లేమి కారణంగా వృత్తి వికాల నిపుణుల నుంచి స్వచ్ఛంద సహకారం తీసుకుని పూర్తి చేయడమైంది.

ఆడుదాం ఆంధ్రా పోటీల నిర్వహణ ఎప్పుడు?

ఆడుదాం ఆంధ్రా పోటీలు జిల్లాలో అక్టోబర్‌లో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కార్యక్రమ వివరాలు అందిన తర్వాత వెల్లడించాల్సి ఉంది. సచివాలయాలు, వార్డు స్థాయి నుంచి మండల, అసెంబ్లీ, జిల్లా, రాష్ట్ర లెవెల్ వరకు పోటీలు నిర్వహించే అవకాశం ఉంది. మూలాల నుంచి క్రీడాకారులను వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల గురించి తెలపండి?

వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు శ్రీకారం చుట్టాం. ఈనెల 15 నుంచి 20 వరకు మండలాలు, 23,24 తేదీల్లో జిల్లా స్థాయి పోటీలు, 29,30 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతోంది. రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి ప్రవేశాలకు అవకాశం లభిస్తుంది. నాలుగవ తరగతికి 40 మంది, ఐదవ తరగతికి 111 మంది ప్రవేశాలకు అవకాశం ఉంది. రాబోయే జులై మాసంలో అడ్మిషన్లు చేపట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు.

జోరుగా మట్టి మాఫియా - అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మట్టి టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

మండలంలో మట్టి మాఫియాకు అదుపే లేకుండా పోయింది. అనుమతులు లేకున్నా చెరువుల్లోనుంచి మట్టిని కొందరు అక్రమంగా తరలిస్తూ లక్షలాది రూపాయలు చేసుకుంటున్నారు. చింతకొమ్మదిన్నె చెరువు నుంచి పలు పంచాయతీల నుంచి కొందరు బినామీ పేర్లతో మట్టి తోలేందుకు అనుమతులు తెచ్చుకుని ఆ మట్టిని కమర్షియల్ కింద లే అవుట్లకు ఒక్కో టిప్పర్‌కు రూ. 4 వేల నుంచి రూ. 5 వేలకు అమ్ముకొని లక్షలాది రూపాయలు గడిస్తున్నా సంబంధి ,తాధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహించడం శోచనీయమని ప్రజలు ఆరోపిస్తున్నారు. బినామీల పేర్లతో కొందరు మట్టి తరలింపుకు అను మతి తీసుకున్నారు. ఏ ప్రాంతం నుంచి అయితే అనుమతి తెచ్చు కున్నారో అక్కడి గాక నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పగలు తేడా లేకుండా చెరువులో భారీ యంత్రాలు పెట్టి మట్టిని తోలుతున్నారు. పలుమార్లు సంబంధించి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం చెరువు నుంచి మట్టిని తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్తులు, రైతులు మండల కేంద్రంలో అడ్డుకుని రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువును మట్టిని తోలుతుండడం వల్ల సమీపంలో ఉన్న తమ పంట పొలాల్లోకి దుమ్ము పడి నాశనమవుతోందని చెప్పారు. ఇప్పటికే పత్తిపంటకు నష్టం వాటిందని పేర్కొన్నారు. పైగా అనుమతి ఉన్న ప్రాంతం నుంచిగాక మరో ప్రాంతం నుంచి తోలుతుండడం సరైంది కాదని తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ అరుణ్ రెడ్డి తన సిబ్బందితో వచ్చి రైతులకు నచ్చజెప్పి సమస్యను పరిష్కరించారు.

ఎస్‌సి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప



మాట్లాడుత్ను పస్తం అంజి

బేడ బుడగ జంగాలను ఎస్‌సి జాబితాలో చేర్చి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి పస్తం అంజి కోరారు. శనివారం నగరంలోని బేడ బుడగ జంగం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొన్ని కులాలను ఒబిసిలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చిం దని చెప్పారు. వాల్మీకి బోయ కులాలను ఎస్‌టిలుగా చేర్చారన్నారు. కానీ బేడ బుడగ జంగం వారిని మాత్రం విస్మరించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇతర రాష్ట్రాల్లో తమ కులాన్ని ఎస్‌సిలు పరిగణిస్తున్నారని చెప్పారు. కాబట్టి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేబినెట్‌లో బేడ బుడగ జంగంకులానికి కుల ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో బేడ బుడగ జంగం నాయకులు. డి. రాముడు, లక్ష్మయ్య, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్మిక విభాగం నగర అధ్యక్షులుగా ఉదయ్ కేశవ కుమార్

నియామక పత్రాలు అందజేస్తున్న పుల్లయ్య

కడప : కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కడప నగర కమిటీని జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య నియ మించారు. నూతన కమిటీకి ఎన్నికైన వారికి ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాలను చెప్పలి పుల్లయ్య అందజేశారు. నగర అధ్యక్షుడుగా ఉదయ్ కేశవ కుమార్‌ను నియమించినట్లు తెలి పారు. ఉపాధ్యక్షుడిగా జ్ఞానగారి వెంకట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దాసరి జోసెఫ్, నగర టాక్సీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా షేక్ హబీబుల్ల,ఉపాధ్యక్షుడిగా ఆదిశెట్టి మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా నామా సుబ్బరాయుడు వ్యవహరిస్తారని తెలిపారు. నూతన కమిటీకి ఎన్నికైన వారు అందరూ నియామక పత్రాలను అంద ుకున్నారు. కార్మిక విభాగం నగర అధ్యక్షునిగా పనిచేస్తున్న వెంకన్న, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు చంద్రను జిల్లా ప్రధాన కార్య దర్శులుగా నియమించామన్నారు. కార్యక్రమంలో కమలాపురం అధ్య క్షుడు అశోక్, బాబు, ఖాలందర్ పాల్గొన్నారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా

జమ్మలమడుగు/ఖాజీపేట/మైలవరం

ఆదివారం వెలువడిన జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. బీరం శ్రీధర్‌రెడ్డి కళాశాల విద్యార్థి వి. ఓబుల్‌రెడ్డి ఆలిండియా స్థాయిలో 47వ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించారు. జమ్మలమడుగు మండలం పి. బొమ్మేపల్లికిచెందిన కర్రు భార్గవ్‌నందన్‌రెడ్డి 360కి 301 ఆర్కులతో ఆలిండియాలో 79వ ర్యాంకు, మైలవరం మండలం వేపరాలకు చెందిన ఉలసాల జయంత్ ఓబిసి కేటగిరిలో 172 ర్యాంకు సాధించారు.

'బీరం' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న బీరం సుబ్బారెడ్డి

ఖాజీపేట : వెలువడిన జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల్లో బీరం శ్రీధర్‌రెడ్డి కళాశాల విద్యార్థి వి.ఓబుల్‌రెడ్డి ఆల్ ఆలిండియా స్థాయిలో 47వ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించారు. తమ కళాశాల నుంచి పరీక్ష రాసిన 12 మందిలో ఎనిమిది మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ మంచి ర్యాంకులు సాధించి, దేశంలోని వివిధ ఐఐటి కళాశాలల్లో సీట్లు సాధించడం గర్వకారణమని ఉందని ఆదివారం ఆ కళాశాల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ హర్షం వ్యక్తం చేశారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇలా వరుస విజయాలు సాధించడం ఒక్క బీరం శ్రీధర్‌రెడ్డి కళాశా లకే సాధ్యమన్నారు. కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ ర్యాంకులు సాధించిన విద్యా ర్థులను అభినందించారు. కార్యక్రమంలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా, కళాశాల ప్రిన్సిపల్ హేమ్‌చందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐఎఎస్ సాధించడమే లక్ష్యం : భార్గవ్‌నందన్‌రెడ్డి

కుటుంబ సభ్యులతో కె.భార్గవ్‌నందన్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : భార్గవ్‌నందన్‌రెడ్డి మాట్లాడుతూ తల్లి దండ్రులు లక్ష్మీప్రసన్న, సంజీవరెడ్డి ఆశీర్వాదాలతో ముందుకెళుతున్నానని తెలిపారు. ముంబై ఐఐటిలో సిఎస్ఇ సీట్ సాధించి, అనంతరం ఐఎఎస్ కావడమే లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ఎంసెట్‌లో 23వ ర్యాంక్, మన రాష్ట్రంలో ఇఎపిసెట్‌లో స్టేట్ 13వ ర్యాంక్ వచ్చాయన్నారు. నర్సరీ నుంచి ఈ స్థాయి వరకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఐఎఎస్ సాధించి తల్లిదండ్రులకు, గ్రామనికి కీర్తిని తీసుకొస్తానన్నారు. ఈ సందర్భంగా భార్గవ్‌నందన్‌రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

ఐఐటి అడ్వాన్స్‌డ్ పరీక్షలలో మెరిసిన విద్యార్థి

మైలవరం : 2023 ఐఐటి అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో వేపరాల గ్రామానికి చెందిన ఉలసాల జయంత్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయిలో జనరల్ ర్యాంక్ 1014, ఒబిసి కేటగిరి ర్యాంక్ 172 సాధించాడు. జయంత్ తల్లిదండ్రులు ఆర్థికస్థోమత లేని కారణంగా విద్యార్థి ప్రతిభను గుర్తించిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు జి.నరసింహులు స్వయంగా ఆర్థిక సహాయాన్నిస్తూ పలువురు దాతలను సంప్రదిస్తూ చదువుకు ప్రోత్సాహాన్నందించారు. ఈ సందర్భంగా జయంత్‌ను పలువురు అభినందించారు. తమ కుమారుని ప్రతిభను గుర్తించి ఉన్నతస్థాయికి వెళ్లేందుకు కృషి చేసిన ఉపాధ్యాయుడు జి.నరసింహులుకు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ ఒబిసి మహాసభను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న బత్తల లింగమూర్తి

ఆగస్టు 7న తిరుపతిలో నిర్వహించబోయే జాతీయ ఒబిసి మహాసభను జయ ప్రదం చేద్దామని కడప జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తల లింగమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్ర స్థాయి బిసి సంక్షేమ సంఘం ప్రతినిధుల సమావేశం తిరుపతి బాలాజీ రామ తులసి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సమావేశంలో ఒబిసి మహాసభను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన కార్యక్రమాలను ఈ సందర్భంగా చర్చించారు. కార్యాచరణలను రూపొందించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి 15 మంది జిల్లా బిసి సంఘం నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం కడప జిల్లా యువజన జిల్లా అధ్యక్షులు సిఆర్ఐ సునీల్ జయంత్, నగర అధ్యక్షులు ఎం. త్రివిక్రమ్ రావు, ఉపాధ్యక్షులు కళ్యా సుధాకర్, పస్తం అంజి, ఆర్ల గంగయ్య, బోనగిరి నరసింహులు, సి బి శ్రీధర్, వర్మ ,శశి వర కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఈద్గా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

అన్ని సౌకర్యాలు కల్పించాలి : ఎమ్మెల్యే రాచమల్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలోని సోములవారిపల్లి వద్ద తన సొంత నిధులతో నిర్మించిన ఈద్గాను పనులను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అపరిశుభ్రత లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని నాయకులకు సూచించారు. అవసరమైన నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ వద్ద ఇబ్రహీం ఖలీల్, 23వ వార్డు ఇన్‌ఛార్జి వద్ద దాదాపీర్, 22వ వార్డు ఇన్‌ఛార్జి హిదాయత్, 25వ వార్డు ఇన్‌ఛార్జి షేక్ నూరి, వైసిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న సర్పంచు శివచంద్రారెడ్డి

కొత్తపల్లె పంచాయతీ అభివృద్ధికి పెద్దపీట

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో దాదాపు రూ.16 లక్షల పంచాయతీ జనరల్ ఫండ్‌తో ఇరువైపులా రెండు వందల మీటర్ల నూతన కాలువల నిర్మాణం చేపట్టారు. ఆ మేరకు ఆదివారం సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పనుల ప్రారంభానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీలోని పలు వీధుల ప్రజలు ఆయనకు మురుగునీటి కాలువలు, సిసి రోడ్లు నిర్మాణం తమ వీధుల్లో కూడా చేపట్టాలని కోరారు. ఇందుకు సర్పంచు సానుకూలంగా స్పందించారు. పంచాయతీ అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. అమృతనగర్‌లో అడ్డరోడ్ల, మురుగు కాలువల నిర్మాణం, కె2, కె3 సచివాలయ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్జీవో కాలనీ, రాజీవ్ కాలనీలో మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. వివేకానంద కాలనీలో మురుగునీటి మోరీల నిర్మాణం జరుగుతోందన్నారు. రాబోవు రోజుల్లో టీచర్స్ కాలనీలోని అన్ని వీధుల్లో మురుగు కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మించి, దోమల నివారణ చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ తిరుపాల్ నాయక్

బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

బక్రీద్ పండును సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆదివారం సాయంత్రం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు హిందు-ముస్లిములతో పీస్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హిందూ, ముస్లింలు కలిసి కట్టుగా ఉండాలని సూచించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకొనే బాధ్యత మత పెద్దలు తీసుకోవాలని కోరారు. శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో ఎఎస్ఐ అన్వర్, పీస్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, సాదక్ వలి, మటన్ బాబా, ఎంపిటిసిలు భారతి, రహంతుల్లా ఖాన్, మణిగోపాల్ రెడ్డి, హకీం, కొత్తూరు రెడయ్య, జమాల్ బాష్, వార్డు మెంబర్ షూకురు, శివ పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

ఘనంగా సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

స్థానిక శిల్పారామంలో సమర్ క్యాంపు ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాస్టర్ శబరిష్, ఎస్.అర్.డ్యాన్స్ స్కూల్, వారి శిష్యబృందం క్లాసికల్, జానపదం, వెస్ట్రన్ నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పులివెందుల మహేష్, హరి, సీనియర్ మూవీ కొరియోగ్రాఫర్ శర్వన్ నృత్య శిక్షకుడు శబరిష్, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని వైసిపి నాయకులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం పలు ఆశ్రమాల్లో అన్నదానం వైసిపి పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జస్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరగుట్ట ప్రాంతంలో ఉన్న ఆశ్రమంలో విభిన్న ప్రతిభావంతుల సమక్షంలో వైసిపి నాయకులు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జస్వంత్‌రెడ్డి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్కట వేముల డేనియల్ సతీమణి, 31వ వార్డు కౌన్సిలర్ సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా విభిన్న ప్రతిభా వంతుల కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులు 30 మంది విభిన్న ప్రతిభావంతులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ సుజాత ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి పెట్టారు.

అన్నదానం చేస్తున్న పోరెడ్డి జస్వంత్‌రెడ్డి, దుస్తులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సుజాత

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

పెన్నా నదిలో అనుమతుల్లేకుండా ఇసుక రీచ్, అటువైపే చూడని అధికారులు

ప్రజాశక్తి- జమ్మలమడుగు

జమ్మలమడుగు పెన్నా నదిలో అనుమతుల పేరుతో కొందరు.. ఎలాంటి అనుమతులు లేకుండా మరికొందరు ఇసుక అక్రమ రవాణాను యథేచ్ఛగా చేపడుతున్నారు. టిప్పర్లు, ట్రాక్టర్లతో పెన్నా నదిలో ఇసుకను తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వాదాయానికి భారీగా గండి పడుతోంది. మరోవైపు జనానికి మాత్రం చుట్టూ ఇసుక ఉన్నా సహేతుక ధరల్లో ప్రభుత్వం నుంచి ఇసుక అందడం లేదు. ఇసుక కావాలంటే దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసులు, అధికారులే చూసీచూడనట్లు వ్యవహరించడంతో ఇసుకదందా జోరుగా సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. టాస్క్‌ఫోర్స్ బృందాలతో చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు, రెవెన్యూ అధికారులు చెబుతున్నా.. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. పెన్నానదిలో నీరులేక ఇసుక పైకి తేలితే చాలు, నిలువునా దోచుకుని సొమ్ము చేసుకునేందుకు అక్రమార్కులు సిద్ధమైపోతున్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల, పోలీసుల అండదండలు ఉండడంతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. జమ్మలమడుగు పెన్నానది హై లెవెల్ బ్రిడ్జి సమీపం ఇసుక దోపిడీకి అడ్డాగా మారుతోంది. ఇసుక రీచ్‌కు అనుమతులు లేకపోయినప్పటికీ కాంట్రాక్టర్లు పెన్నా నదిలో గ్రావెల్‌తో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. జమ్మలమడుగు పట్టణానికి అతి సమీపంలో జమ్మలమడుగు-ముద్దనూరు హై లెవెల్ బ్రిడ్జ్ సమీపంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించేందుకు కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తున్నారు. ఈ ఇసుక రీచ్‌కు సమీపాన జమ్మలమడుగు మున్సిపాలిటీకి చెందిన తాగునీరు అందించేందుకు పెన్నా నదిలో బోర్లు ఏర్పాటు చేసి ఉన్నారు. ఆ ప్రాంతంలో ఇసుకను తరలించడం ద్వారా పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. అలాగే గూడెం చెరువు గ్రామానికి తాగునీరు అందించేందుకు కూడా పెన్నా నదిలో బోర్లు వేశారు. ఈ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా సాగించేందుకు కాంట్రాక్టర్లు సిద్ధమవుతున్నారు. జమ్మలమడుగులోని కన్నెల్లూరు ఇసుక రీచ్‌లో ఇసుకను తరలించేందుకు నాలుగైదు టిప్పర్లకు అధికారుల నుంచి అనుమతులు తెచ్చుకుంటున్న కొందరు.. ఆ పేరుతో రోజుకు పదుల ట్రిప్పులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒక్కో టిప్పరు ధర స్థానికంగా అమ్మకానికైతే రూ.25వేలు. పల్లెలు, ఇతర పట్టణాలకైతే దూరాన్ని బట్టి టిప్పరుకు రూ.30వేల నుంచి రూ.35వేల వరకూ వసూలు చేస్తున్నారు. పోలీసులు, అధికారులెవరైనా అడిగితే తెచ్చుకున్న అనుమతులు చూపుతున్నారు. అనుమతులు పొందిన టిప్పర్ల ద్వారా ఇసుకను ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకే రవాణా చేయాల్సి ఉంది. అయితే ఉదయం 7గంటల నుంచే రవాణా మొదలవుతోంది. ఎన్ని టిప్పర్లు తీసుకెళ్తున్నారు, ఎక్కడికి చేరవేస్తున్నారనే దానిపై అధికారుల నిఘా కరువైంది. దీంతో అక్రమా ర్కులకు అడ్డే లేకుండా పోయింది. అనుమతుల పేరుతో టిప్పర్లలో ఇసుక రవాణా ఒక ఎత్తైతే.. ఎలాంటి అనుమతులు లేకుండానే పెన్నా నదిలో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. జమ్మలమడుగు పెన్నా పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేసి తెల్లారేసరికి ఏమి జరగనట్లే ఉండడం ఈ దందాలో నయా పంథా. ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసినా అధికారులు, పోలీసులు స్పందించడంలేదనే ఆరోపణలున్నాయి. ఇసుకను దోపిడీకి అక్రమార్కులు వ్యూహాత్మకంగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని వాగులపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

పెన్నా నదిలో అనుమతుల్లేకుండా ఏర్పాటు చేస్తున్న ఇసుక రీచ్

ఇసుక రీచ్‌కు అనుమతి లేదు

జమ్మలమడుగు-ముద్దనూరు హై లెవెల్ బ్రిడ్జి సమీపంలో ఇసుక రీచ్‌కు అనుమతుల్లేవు. సంబంధిత కాంట్రాక్టర్‌ను అనుమతి పత్రాలు చూపించాలని అడిగాం. ఆయన స్పందించలేదు.

- కెఎస్ లత, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ జమ్మలమడుగు

సమాజశ్రేయస్సే జెవివి లక్ష్యం

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సమాజశ్రేయస్సే జనవిజ్ఞానవేదిక (జెవివి) లక్ష్యమని జెవివి రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్ తెలిపారు. జెవివి ఆధ్వర్యంలో రాయలసీమ ఎనిమిది జిల్లాల యూత్ సమావేశం ఆదివారం స్థానిక జెవివి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు శారీరకంగా, మానసికంగా ఆర్థిక పరంగా ఆరోగ్యంగా ఉండాలంటే సైన్స్ ఆధారంగా ప్రజలు జీవించాలన్నారు. సమాజంలో జరిగే మార్పులను నిరంతరం అధ్యయనం చేస్తూ మానవాళి శ్రేయస్సు కోసం ప్రజల్లో పనిచేస్తున్న సంస్థ జెవివి అన్నారు. భారతదేశంలో రోజురోజుకు ప్రజల్లో అంతరాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణం కార్పొరేటీకరణకు ప్రభుత్వాలు దాసోహమనడమేనని వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు యుగంధర్ మాట్లాడుతూ ప్రజలు నమ్మకాలకు వాస్తవాలకు మధ్య ఉన్న తేడాలను తెలుసుకోవాలన్నారు. అప్పుడే వారి జీవన విధానం పురోగమిస్తుందన్నారు. రాష్ట్ర నాయకులు జిలాని బాషా మాట్లాడుతూ పాఠ్యాంశాలలో డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని, పీరియాడిక్ టేబుల్‌ని ప్రజాస్వామ్యం, శక్తి, వనరులు తదితర అనేక అంశాలను తొలగించడం వల్ల పిల్లలు శాస్త్రాన్ని తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. రాష్ట్ర నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రోజురోజుకు విధ్వంసానికి గురి చేస్తున్నారని తెలిపారు. ఇందుకు ప్రభుత్వాల వైఖరే కారణమని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న మార్పులను యువత రాజకీయ, ఆర్థిక కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రజల్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కార్యక్రమంలో శాస్త్ర సాంకేతిక రంగంలో మానవుడు సాధించిన ప్రగతి పర్యావరణ అస మతుల్యత- పరిణామాలు-పరిష్కారాలు, జీరో షాడోడే అనే అంశాలపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు బాలబయన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, జిల్లా నాయకులు ఉషారాణి, సుజన్, ఎస్తేర్, సుబ్బయ్య, డాక్టర చక్రధర్, పోలంకి శ్రీరాములు, మురళీగుప్త, జ్యోతిప్రకాష్, వివిధ జిల్లాల నాయకులు సహజ, హేమలత, మాంతేష్, రామసుబ్బమ్మ, రాజేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీత, డాక్టర్ దస్తగిరి, మహిత పాల్గొన్నారు.

'సీమ'పై కొనసాగుతోన్న వివక్ష

- రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

కడప అర్బన్ : రాయలసీమపై అనాధిగా కొనసాగుతున్న వివక్షపై జులైలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కడపలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి నుంచి ఇప్పటి వరకు పాలకులు రాయలసీమను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రత్యేక రాయలసీమ కోసం 3.5లక్షల మంది సంతకాలు చేశారని తెలిపారు. 1951లో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రాయలసీమలో కరువు ఉండేదికాదన్నారు. 1956లో కర్నూల్ రాజధానిని పోగొట్టుకున్నామన్నారు. సీమ నడిగడ్డ హోస్పేట్‌ను వదులుకున్నామని పేర్కొన్నారు. సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి, బ్యారేజి నిర్మాణం చేపట్టాలని అడుగుతున్నామన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం వల్ల మూడు రాష్ట్రాల్లోని 8 జిల్లాలు పూర్తిగా నష్టపోతాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కర్నాటకలో అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారని పేర్కొన్నారు. దీంతో నష్టపోయేది రాయలసీమ ప్రాంతమన్నారు. 69 జిఒ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్ 4 ఏళ్ల పాలనలో ఢిల్లీకి వెళ్లడానికే సమయం సరిపోయిందని విమర్శించారు. త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

నేటి నుంచి సెమిస్టర్ పరీక్షలు

కడప అర్బన్ : నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో సోమవారం నుంచి జులై 3వ తేదీ వరకు 4వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ విసి, పరీక్ష నియంత్రిక అధికారి ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

25న సీమ సాహిత్యం

కడప అర్బన్ : సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈ నెల 25న నెలనెలా సీమ సాహిత్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ మూల మల్లిఖార్జునరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు 121 సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

కాశినాయన : కష్టపడి చదువుతే మంచి ఫలితాన్ని సాధించవచ్చునని నరసాపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సౌజన్య పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో ఏపీ మోడల్ పాఠశాలలో చదివిన విద్యార్థిని ఎస్ చైతన్య లక్ష్మికి 947 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు వచ్చిందని, శనివారం జిల్లా కలెక్టర్ విజయ రామరాజు విద్యార్థినికి 50 వేల రూపాయల చెక్కును అందజేశారని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని చెప్పారు.

వేపరాల ఏటి దారికి మరమ్మతులు చేపట్టాలి

జమ్మలమడుగు రూరల్ : వర్షాలు, వరదలకు వేపరాలకు వెళ్లే ఏటి దారి కొట్టుకుపోయిందని, దానికి మరమ్మతులు చేపట్టాలని సిపిఎం కార్యదర్శి వీరనాల శివనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వర్షాకలు వేపరాలకు వెళ్లే ఏటి దారి కొట్టుకుపోయినా, అధికారులు బాగు చేసే చర్యలు చేపట్టలేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. నాయకులు కృష్ణారెడ్డి, నరేంద్ర, ప్రభాకర్, భీమా పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రారంభానికి ఎదురుచూపులు

ప్రజాశక్తి - చాపాడు

జూనియర్ కళాశాల ప్రారంభమెప్పుడని మండల విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీలకుగాను 8గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లున్నాయి. ప్రతి సంవత్సరం సుమారుగా నాలుగు వందల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పూర్తి చేస్తున్నారు. అనంతరం వీరు జూనియర్ కళాశాలలో చేరేందుకు మైదుకూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాలకు వ్యయ ప్రయాసాలకోర్చి వెళ్లాల్సివస్తోంది.

జూనియర్ కళాశాల మంజూరైన చాపాడు హైస్కూల్ భవనాలు

చాపాడులో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఫలితం లేకపోయింది. మండల సమావేశాల్లో సభ్యులు ఏక్రగీవంగా కళా శాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి కూడా గతంలో చాపాడులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరి ఉన్నారు. అయినా ఆచరణలో అమలు కాలేదు. మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు మండలం మినహా దువ్వూరు, బి.మఠం, ఖాజీపేట, మైదుకూరు మండలాల్లో జూనియర్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. 20ఏళ్ల క్రితం అల్లాడుపల్లె వద్ద ప్రయివేట్ జూనియర్ కళాశాల ఉండేది. అనంతరం అదికూడా ఇతర ప్రాంతాలకు బదిలీ అయింది. నాలుగేళ్ల క్రితం చిన్నగురువలూరులో ప్రయివేట్ కళా శాలను ఏర్పాటు చేసి, నిలిపేశారు. అనంతరం చాపాడులో ఇంటర్ కళాశాల మంజూరుకు నోచుకోలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి మండలానికి జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మెదటి విడతలో మంజూరు చేయకపోయినా, రెండవ విడతలో చాపాడు హైస్కూల్‌కు గతేడాది జూనియర్ కళాశాలను మంజూరు చేశారు. 2023-23 విద్యా సంవత్సరానికి ప్రారంభమవుతుందని మండల ప్రజలు ఆశించారు. అది తీరలేదు. చాపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసినా ఉపయోగం లేదు. మండల వ్యాప్తంగా మూడు వందల మంది పదవ తరగతి పూర్తి చేశారు.

జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

మండల పరిధిలో జూనియర్ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. పదవ తరగతి తర్వాత స్థానికంగా కళాశాల ఉంటే బాలికలకు ఉపయోగకరంగా ఉంటుంది. చాపాడులో కళాశాల లేకపోవడంతో మైదుకూరు, ప్రొద్దుటూరు వెళుతున్నారు. చాలామంది వెళ్లలేక చదువు మానేస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రతి మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పినా అమలుకు నోచుకోలేదు.

- అంజలి, 10వ తరగతి విద్యార్థి, చాపాడు

పేద విద్యార్థులకు ఉపయోగం

ప్రభుత్వ ఆధ్వర్యంలో మండల పరిధిలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. 1వ తరగతి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసిస్తున్నాం. పదవ తరగతి పూర్తయిన తర్వాత మా గ్రామంలోని చాలామంది ఇంటర్మీడియట్‌కు ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువు మానివేసిన వారున్నారు. చాపాడులో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి.

వంకను తలపిస్తున్న ప్రొద్దుటూరు రోడ్డు

కొద్దిపాటి వర్షానికే జలమయం

ప్రజాశక్తి - దువ్వూరు

శనివారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే స్థానిక ప్రొద్దుటూరు రోడ్డు జలమయంగా మారింది. ఈ చిన్న వర్షానికే నీళ్లు రోడ్డుపై పారుతుంటే స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. హైదరాబాదు పరిసర ప్రాంతాలకు దువ్వూరు మీదుగా కొన్ని వందల వాహనాలు రోజూ రాకపోకలు సాగిస్తుంటాయి. దువ్వూరు నడిబొడ్డులో ఉన్న ప్రొద్దుటూరు రోడ్డు దుస్థితి చూసి పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షం పడితేనే అక్కడ కనీసం నడిచేదానికి కూడా వీల్లేకుండా ఉంది. సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు ప్రజలు పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఘనంగా భగవాన్ శ్రీ రామదూత స్వామి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

భగవాన్ శ్రీ రామదూత స్వామి జన్మదిన వేడుకల సందర్భంగా అన్న ప్రసాద వితరణ ఆదివారం జమ్మలమడుగు సిరి నిరాశ్రయుల వసతిగృహంలో జమ్మలమడుగు శాఖ రామదూత సేవాదళ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పులివెందుల సమీపంలోని శ్రీవీరనారాయణస్వామి అంధుల ఆశ్రమం, నగరిగుట్ట నిరాశ్రయుల ఆశ్రమం, లీలావతి చారిటబుల్ ట్రస్ట్, లింగాలలోని దీనబంధు మానసిక విభిన్నప్రతిభావంతుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద పసుపుల ఎస్.రామాంజనేయరెడ్డి, బిఎ మురళీమనోహర్‌రెడ్డి, ధర్మాపురం ఈశ్వర్ రెడ్డి, మైలవరం బాల లింగారెడ్డి, కోట నాగ సుబ్బరాయుడు, చంద్ర, దొమ్మర నంద్యాల బండారు మనోహర్, జమ్మలమడుగు నరసింహులు, ముక్కమల్ల సుబ్బారెడ్డి, భక్తులు, ఆశ్రమ వాసులు పాల్గొన్నారు.

20న మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు

ప్రజాశక్తి - వేంపల్లె

క్రీడా పాఠశాలలో ప్రవేశించాలనుకొనే బాల బాలికలకు ఈ నెల 20న క్రీడా పాఠశాల పోటీ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో 20న ఉదయం 9 గంటలకు పీడీ రాజశేఖర్‌ను సంప్రదించాలని కోరారు. ఎంపికలో పాల్గొను 4వ తరగతి విద్యార్థులు ఆగస్టు 2014 నుండి జూలై 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. 5వతరగతి విద్యార్థులు ఆగస్టు 2013 నుండి జూలై 2014 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట స్టడీ, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకొని రావాలని సూచించారు. ఎత్తు, బరువు, స్టాండింగ్, పరుగు పందెంలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

21లోపు గదుల కోసం పేర్లు నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మోడల్ టౌన్‌లో భాగంగా పులివెందుల పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న వివిధ షాపింగ్ కాంప్లెక్‌లలో వ్యాపారం చేసుకొనుటకు గదులు కావలసిన వారు తమ పేరును నమోదు చేసుకోవాలని కమిషనర్ వివి నరసింహారెడ్డి తెలిపారు. ఆ మేరకు శనివారం ఆయన మాట్లడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. ఇంకా పేరు నమోదు చేసుకోని ఎవరైనా ఉంటే ఈ నెల 21లోపు తమ పేరు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నేషనల్ అకాడమీలో ఉపాధి కల్పనకు రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నాక్ ఇన్‌ఛార్జి రాకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిఎస్ ఎస్‌డిసి వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 60 రోజుల శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. డైకిన్ ఎసి కంపెనీ ద్వారా ఎసి మెకానిక్, హెవీ మిషనరీ ద్వారా జెసిబి ఆపరేటర్ శిక్షణ ఇస్తామన్నారు. ఈ కోర్సులకు ఆ కంపెనీ ద్వారా శిక్షణనిచ్చి రాష్ట్రంలోని పలు మల్టీ నేషనల్ కంపెనీలో ఉపాధి కల్పిస్తామన్నారు. 18 నుంచి 30ఏళ్ల వయసు గలవారు ఆధార్, రేషన్ కార్డు, పదవ తరగతికి సంబంధించిన సర్టిఫికెట్లు, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో పులివెందుల నాక్ సెంటర్‌లో సంప్రదించాలన్నారు. వివరాలకు 9000 517637 సంప్రదించాలన్నారు.

నేడు చలో కలెక్టరేట్

ప్రజాశక్తి - మైలవరం

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం చలో కలెక్టరేట్ చేపట్టామని, విజయవంతం చేయాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లా లక్ష్మీనారాయణ కోరారు. వేపరాలలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులు ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలిపారు. చేనేత సమస్యల పరిష్కారానికి చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు శ్రీను, దాసు, శివశంకర్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

మృతి చెందిన బాబా ఫక్రుద్దీన్, అదుపుతప్పి రోడ్డుపై పడిన డీజిల్ ట్యాంకర్

డీజిల్ ట్యాంకర్ బోల్తా : డ్రైవర్ మృతి

- క్లీనర్‌కు సయ్యద్‌కు స్వల్పగాయాలు

ప్రజాశక్తి - వల్లూరు

కడప-తాడిపత్రి జాతీయ రహదారి తప్పెట్ల ఓవర్ బ్రిడ్జిపై ఆదివారం డీజిల్ ట్యాంకర్ అదుపుతప్పి డ్రైవర్ బాబా ఫక్రుద్దీన్ (40) అక్కడికక్కడే మృతి చెందాడు. క్లీనర్ సయ్యద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ పెద్ద ఓబన్న అందించిన వివరాల మేరకు.. కడప నుంచి ఎర్రగుంట్లకు వెళుతున్న డీజిల్ ట్యాంకర్ టైరు పంచర్ కావాడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంతో ఎర్రగుంట్ల వాసి డ్రైవర్ బాబా ఫక్రుద్దీన్ మృతి చెందాడు. ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

టిప్పర్ తగిలి మరొకరు..

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని నిడుజువ్వి-కలమల్ల రోడ్డులోని తులసిరెడ్డి గని వద్ద ఆదివారం టిప్పర్ ఢీకొని చిలమకూరు గ్రామానికి చెందిన నత్తి గంగులయ్య గారి వెంకటేష్ (49) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసు తెలిపిన వివరాల మేరకు.. తులసిరెడ్డి గని సమీపంలో వెంకటేష్ అనే వ్యక్తి వేస్ట్ మెటీరియల్ లోడింగ్ చేయిస్తూ ఉండగా.. అటుగా వచ్చిన టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో రివర్స్‌లో వచ్చి వెంకటేష్‌ను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌ను ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మృతుని భార్య శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 19 జూన్ 2023
5
అన్నమయ్య

ఇఎపిసెట్‌లో బాబుసుజన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్

ప్రజాశక్తి-పీలేరు

ర్యాంక్ సాధించిన బాబు సుజన్ రెడ్డితో తల్లిదండ్రులు

పీలేరుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు సి. నరసింహా రెడ్డి మన మడు సిహెచ్. బాబు సుజన్ రెడ్డి ఇఎపిసెట్ లో రాష్ట్రస్థాయి 4వ ర్యాంకును సాధిం చాడు. ఆదివారం వెలువడిన 2023 జెఇఇ అడ్వాన్స్ ఫలితాల్లో జాతీయస్థాయి ఓపెన్ క్యాటగిరిలో 34వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించిన విద్యార్థి బాబు సుజన్‌రెడ్డిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బోత్ససత్యనారాయణ కూడా అభినందించడం గమనార్హం. పట్టణంలోని పీపల్ ట్రీస్కూల్ సమీపంలో నివాసమున్న యుగంధర్ రెడ్డి, సి.కవిత రెడ్డి దంపతుల కుమారుడైన ఈ విద్యార్థి తిరుపతి నారాయణలో శిక్షణ పొందాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి మాట్లాడుతూ ముంబైలోని ఆల్ ఇండియా కంప్యూటర్ సైన్స్ విభాగంలో చేరి తన ప్రతిభను చాటుతానని అన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించిన సుజన్‌రెడ్డిని విద్యావేత్తలు,పారిశ్రామికవేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు అభినందించారు.

ప్రతి ఒక్కరికీ గూడు కల్పించడమే లక్ష్యం

గృహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య

ప్రజాశక్తి -రాయచోటి

ముఖా ముఖి..

జిల్లాలోని ప్రతి ఒక్కరికీ గూడు కల్పించడమే తమ లక్ష్యమని గహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో లబ్ధిదారులు గృహనిర్మాణలు, బిల్లులు ఏ విధంగా ఇవ్వాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆయన వివరించారు.

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గృహ నిర్మాణ శాఖ ఇఇ, డిఇ, వర్క్ ఇన్‌స్పెక్టర్ల వివరాలు తెలియజేయండి?

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రాయచోటి, రాజంపేట, మదనపల్లె డివిజన్‌లలో ఇఇలున్నారు. రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో డిఇలున్నారు. ప్రతి మండలానికి ఒకరు చొప్పున 30 మండలాల్లో 30 మంది ఎఇలున్నారు. జిల్లా వ్యాప్తంగా 22 మంది వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు.

జిల్లాలో ఎన్ని లే అవుట్లున్నాయి? ఎన్ని గృహాలు మంజూరయ్యాయి?

జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ గిరీషా సహకారంతో గహాలు పూర్తి కావడంలో రాష్ట్రంలో 4వ స్థానంలో ఉన్నాం. 492 లేఔట్ కాలనీలు ఉన్నాయి. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 73,756 గృహాలను మంజూరు చేయించాం. రూ. 13.24 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటివరకు 22,347 గృహాలు పూర్తయ్యాయి. ఇంకా ఎదలు పెట్టని గృహాలు ఉన్నాయి. ఇందులో బిలో బేస్మెంట్ లెవెల్ 19,306 , పునాదులు 2 ,376 , గోడలు 7057, స్లాబులు 3367 పూర్తయిన గృహాలు 22,347 ఉన్నాయి.

ఒక్కో గృహానికి ప్రభుత్వం ఎంత మొత్తం మంజూరు చేస్తుంది?

గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో ఒక గహానికి రూ.1. 80 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. స్వయం సహాయక సంఘాల ద్వారా మరో రూ. 35 వేలు పావలా వడ్డీకి రుణం మంజూరు చేస్తుంది. దీని ప్రకారం అయితే రూ. 2.15 లక్షలు అవుతుంది. లబ్ధిదారులకు కావాల్సిన మౌలిక వసతులు కూడా రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తోంది.

గృహ నిర్మాణాలు ఎప్పటికీ అవుతాయి?

జిల్లాలో 73,756 గృహాలు మంజూరైనాయి. డిసెంబర్ 2023 సంవత్సరం నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేలా పనిచేస్తున్నాం. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాలలో భాగంగా అందరికీ గహాలు కట్టించాలని లక్ష్యంతో పనిచేస్తుంది. త్వరగా గహాలు పూర్తిచేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడమే తమ లక్ష్యం .

ముంపు వాసులకు పునరావాసం కల్పించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పోలవరం ప్రాజెక్టులో ముంపుప్రాంతాల ప్రజలకు పునరావాసం కల్పించాలని, పనులను తక్షణం పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరావాసం పనుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఆదివారం స్థానిక మార్కెట్‌యార్డులో పోలవరం పోరుకే అనే పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరంలో లక్షలాది మంది నిర్వాసితుల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పోలవరం పోరుకేక పేరుతో భారీ పాదయాత్రను చేపట్టనునుట్లు తెలిపారు. ఈ నెల 20న భద్రాచలం దగ్గరున్న ఎటపాక నుంచి మొదలై 15 రోజులపాటు ముంపు ప్రాంతాల్లో కొనసాగి జులై 4న విజయవాడకు పాదయాత్ర చేరుకుంటుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం బాధ్యతారహితంగా మాట్లాడుతోందని విమర్శించారు. ఏ ప్రాజెక్టు పరిధిలోనైనా పునరావాసం పూర్తి చేశాకే పనులు ముందుకువెళ్లాలనేది అంతర్జాతీయంగా ఉన్న సూత్రమన్నారు. పోలవరంలో నిర్వాసితులను గాలికి వదిలేసి ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం లైడార్ సర్వేతో మరో 36 గ్రామాలను అదనంగా చేర్చింది తప్ప పూర్తి స్థాయి ముంపు తేల్చలేకపోయిందని, 2022 జులైలో వచ్చిన వరదలకు193 గ్రామాలు ముంపుకు గురయ్యాయని తెలిపారు. చింతూరు, కూనవరం మండలాల్లో మొత్తం ముంపునకుగురైతే కూనవరంలో ఒక గ్రామం మాత్రమే ముంపునకు గురైందని ప్రభుత్వం చెప్పడం అవాస్తవమని అన్నారు. పునరావాసం కోసం ప్రభుత్వం నిర్మించిన గ్రామాలు కూడా ముంపునకు గురయ్యాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పునరావాస పనుల్లో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకుందని తెలిపారు. డయాఫ్రంవాల్ డ్యామేజిపై ప్రభుత్వం రాజకీయంగా మాట్లాడటం ఆపి జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముంపు ప్రాంతాల లైడార్ సర్వేను ఆకాశం నుండి కాకుండా నిర్దిష్టంగా 1986, 2022 వరదలను ప్రామాణికంగా తీసుకొని సమగ్ర సర్వే చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి వచ్చిన అమిత్‌షా పోలవరం ప్రాజెక్టు నిధులపై ఒక్క మాట మాట్లాడకపోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. పోలవరం ప్రాజెక్టులో అసలైన నిర్వాసితుల సమస్యను పక్కదారి పట్టించేలా అధికార, ప్రతిపక్షం రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారని అన్నారు. కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం తగువులాడుతున్నారు తప్ప పునరావాస బాధితులకు న్యాయం చేయాలనే అంశాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీలకు ప్రత్యేక రక్షణ చట్టంతో పునరావాస చర్యలను చేపట్టాలని కోరారు. కేంద్రం ఇపుడు ఇస్తున్న రూ. 12వేల కోట్లను పునరావాసం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యను అజెండా చేసేందుకు ఈ పాదయాత్రను చేపట్టామని తెలిపారు. పోలవరం పోరుకేక పాదయాత్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అన్యాయానికి గురవుతున్న ముంపు గ్రామాల ప్రజల కోసం చేపట్టిన ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.ప్రభాకర్ రెడ్డి, నాయకులు వెంకటేష్, సురేంద్ర, నాగరాజు, రామకృష్ణ, పవన్, కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

బాలుడిని హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజోలుల బాలుడిని పెట్రోల్ పోసి దారుణంగా హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి బిసిల ద్రోహి అని రాజంపేట టిడిపి నాయకులు పేర్కొన్నారు. రాజోలులో బాలుడు అమర్ నాథ్ హత్యకు నిరసనగా ఆదివారం టిడిపి నాయకులు గాంధీ మహాత్ముడి విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరిని వేధిస్తుంటే అండగా నిలబడిన అమర్నాథ్ ను రవీంద్రా రెడ్డి అనే వైసిపి గూండా అత్యంత కిరాతకంగా బాలుడిపై పెట్రోల్ పోసి కిరాతకంగా చంపడం అత్యంత హేయమైన, క్రూరమైన చర్య అని తెలిపారు. రాష్ట్రంలో బిసిలకు రక్షణ కరువైందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు బిసిలకు అండగా ఉంటున్నారని, వైసిపి అధికారంలోకి వచ్చాక వారి దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. అమర్నాథ్ హత్య రాజకీయ కోణంతో కాకుండా మానవతా దృక్పథంతో పరిశీలించి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, మహిళా నాయకురాలు అనసూయమ్మ, మిరియాల జ్యోతి, జడ శివ, హరీష్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చర్చించారు. ఆదివారం పట్టణంలోని వైఎస్‌ఆర్ సిపి కార్యాలయంలో ఆయన్ను నియోజక వర్గ పరిధిలోని పెన్షనర్ల సంఘ నాయకులు కలిశారు. వివిధ సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు.(ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్ల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే వివరించారు. పట్టణ అభివృద్ధి కోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయమంటూ ఎమ్మెలేను పెన్షనర్ల సంఘ నాయకులు సత్కరించారు.

కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు చెంగల్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు రమణ,అసోసియేట్ అధ్యక్షుడు పి చిన్నరెడ్డెన్న, కార్యదర్శి ఈశ్వరయ్య, వారాది రెడ్డి, గురవయ్య, వెంకట రమణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ప్రభుత్వ పెన్షనర్లు

సర్టిఫికెట్లను అందిస్తున్న వైద్యులు శ్రీకృష్ణ, వినయ

తేక్వాండో సాధనతో మానసిక వికాసం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తేక్వాండో సాధన చేయడం వలన శారీరక దృఢత్వం, ఆరోగ్యం, ఆత్మ రక్షణతో పాటు మానసిక వికాసం కూడా లభిస్తుందని ప్రముఖ వైద్యులు శ్రీకృష్ణ, వినయ, అన్నమాచార్య కళాశాల అధ్యాపకులు చిన్నబాబులు తెలిపారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో అన్నమయ్య టైక్వాండో అకాడమీ సీనియర్ మాస్టర్ సగినాల పిచ్చయ్య ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైద్యులు శ్రీకృష్ణ, వినయ, అన్నమాచార్య కళాశాల అధ్యాపకులు చిన్నబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని తెలిపారు. మార్షల్ ర్ట్స్ సాధన వలన మెదడు చురుకుగా పని చేస్తుందని, తద్వారా చదువులో కూడా రాణించగలుగుతారని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు తేక్వాండోలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు అందించారు. కార్యక్రమంలో మాస్టర్ పిచ్చయ్య, శిక్షకుడు జాహిద్‌అలీ, అథ్లెటిక్ కోచ్ హరికృష్ణమరాజు, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

34 మంది కంటి రోగులకు శస్త్రచికిత్స

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లెలోని లయన్స్ కంటి ఆస్పత్రిలో ఆదివారం కంటి వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 34 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, యర్రావారిపాలెం, కేవీపల్లి, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, కదిరి, పులివెందుల, చక్రాయపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షల నిర్వహించారు. వారిలో శస్త్ర చికిత్స అవసరమైన 34 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారికి సహాయంగా వచ్చిన వారికి కూడా భోజనం వసతి కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్‌బాషా, కంటి వైద్యులు సురేష్‌బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆస్పత్రికి సిబ్బంది పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

కనుమరుగవుతోన్న చక్రాల మడుగు

రామ్‌నగర్ వద్ద ఉన్న చక్రాలమడుగు

ఆక్రమణలో చక్రాల మడుగు
అడ్డదిడ్డంగా అక్రమ కట్టడాలు
కన్నెత్తి చూడని అధికారులు
కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట మండలంలో రోజురోజుకూ ఆక్రమణలు హెచ్చు మీరుతున్నాయి. కొండలు, గుట్టలు, వాగులు, వంకలు అన్న తేడా లేకుండా ఖాళీగా కనిపిస్తే దురాక్రమణకు గురవుతున్నాయి. చెట్లు ఎక్కడ ఉండాలో, పుట్టలెక్కడుండాలో,వాగులు, వంకలు, కొండలు, గుట్టలు... ఎక్కడెక్కడ ఏ పరిమాణంలో ఉంటే మానవ మనుగడ సాఫీగా సాగుతుంది. సహజ సిద్ధంగా ఉన్న వాగులు, వంకలు, కొండలు, గుట్టలు, చెట్లను కొందరు అవసరాల కోసం కొల్లగొడుతున్నారు. రాజంపేట మండలంలోనే ఎంతో ప్రాశస్త్యం, చరిత్ర కలిగిన చక్రాల మడుగును సైతం కొందరు దురాశాపరుల ధన దాహానికి కనుమరుగైపోతోంది. శేషాచలం అడవుల నుంచి పుల్లంగేరు గుండా ప్రవహించే చక్రాల మడుగుకు పూర్వం నుంచి ఎంతో చరిత్ర ఉంది. ఆ రోజుల్లో ఈ మడుగే రాజంపేట పట్టణవాసులకు తాగునీరు అందిస్తూ వచ్చేది. చక్రాలమడుగు గుండా వరద నీరు ప్రవహించి పవిత్ర పుణ్యక్షేత్రమైన హత్యరాల వద్ద గల బాహుదా నదిలో కలుస్తుంది. అలాంటి చక్రాలమడుగు ఆక్రమణదారుల కారణంగా కుచించుకుపోయింది. విశాలంగా ఉన్న మడుగు కుచించుకుపోవడంతో మడుగు గుండా చెరువులోకి నీరు ప్రవహించేందుకు వీలు లేకుండా పోయింది. చక్రాల మడుగు గుండా ప్రవహించాల్సిన నీరు దురాక్రమణల వల్ల మడుగు కుచించుకుపోయి మడుగు గుండా వెళ్లాల్సిన నీరు ప్రవాహం అదుపుతప్పి జనావాసాలలోకి ప్రవహించి వరద నీరు ముంచెత్తే అవకాశం కూడా లేకపోలేదు. జవాద్ తుఫాను సంభవించిన సమయంలో ఇదేవిధంగా చక్రాల మడుగు నుంచి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. యేరు సాగిన ప్రతి సారీ ఇదేవిధంగా వరద నీరు పట్టణాన్ని ముంచెత్తుతోంది. మడుగు కడప-చెన్నై జాతీయ రహదారికి ఆనుకుని ఉండడం, ఇక్కడ భూములకు అధిక ధరలు రావడంతో జాతీయ రహదారిలో వ్యాపారాల నిమిత్తం భవనాలు నిర్మించి నిబంధనలకు విరుద్ధంగా మడుగును కూడా ఆక్రమించడంతో దాని వైశాల్యం తగ్గిపోతూ వస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న వ్యాపార సముదాయాల వల్ల చక్రాల మడుగు ఆక్రమణకు గురౌతూనే ఉన్నది. జాతీయ రహదారిలోని భువనగిరి పల్లి ఆర్చికి, పెట్రోల్ బంకు సమీపంలో మడుగు వైశాల్యం తగ్గి చిన్నపాటి వంకలా దర్శనమిస్తోంది.

కలెక్టర్‌కు విన్నవించినా..

ఇటీవల కాలంలో కూడా ఓ వ్యక్తి ఊటుకూరు గ్రామపంచాయతీ డిబిఎన్ పల్లె సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకొని మడుగును కొంతమేర ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టాడని అక్రమ కట్టడాన్ని తొలగించి చర్యలు చేపట్టి మడుగును రక్షించాలని కోరుతూ ఇటీవల డి.బి.ఎన్ పల్లె గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆయన అక్రమ కట్టడాలను పరిశీలించి తొలగించాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డికి ఆదేశాలు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినా ఎలాంటి ఫలితం లేదు.

భువనగిరిపల్లె ఆర్చి వద్ద కుచించుకుపోయిన మడుగు

అధికారుల నిర్లక్ష్యంపై అనేక అనుమానాలు

గతంలోనేగాక ఇటీవల కాలంలోనూ చక్రాల మడుగుకు ఇరువైపులా యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నా, బహిరంగంగా అక్రమ కట్టడాలు చేపడుతున్నా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంపై అధికారుల తీరుపైన తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. డిబిఎన్ పల్లెకు సమీపంలో కల్వర్టు దగ్గర చేపట్టిన భవన నిర్మాణం పై రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా బేఖాతారు చేయడం పట్ల రెవెన్యూ అధికారుల తీరు పట్ల ప్రజలలో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి.

ఆ రోజుల్లో చక్రాల మడుగు వైభవం చూసిన పెద్దలు కుచించుకుపోయిన మడుగును చూసి ఇదేనా చక్రాల మడుగు అని ప్రశ్నిస్తున్నారు. ఒకప్పుడు తాగు, సాగునీరు అందించిన చరిత్ర కలిగిన మడుగు నేడు వ్యర్థాలు, ముసురుతో కంపు కొడుతూ దర్శనమిస్తోంది. ఎంతో ప్రాశస్త్యం కలిగిన మడుగు ఆక్రమణకు గురైనప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో అధికారుల వ్యవహార శైలి పట్ల ప్రజలు నానా రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మడుగు ఆక్రమణ పై అధికారులు చొరవ తీసుకోకపోతే ఒకప్పుడు ఇక్కడ చక్రాలు మడుగు ఉండేది అని చెప్పుకునే పరిస్థితి ఏర్పడుతుందని రాజంపేట వాసులు ఆవేదన చెందుతున్నారు. మడుగు దురాక్రమణకు గురి కాకుండా విస్తీర్ణం, వైశాల్యం సర్వే చేపట్టి రక్షణ గోడ నిర్మించాలని., నిబంధనలకు విరుద్ధంగా కట్టిన అక్రమ కట్టడాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల తీరుపై అనుమానాలు

ఆక్రమణలపై ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. వెంటనే స్పందించిన ఆయన అక్రమ కట్టడాన్ని పరిశీలించి తొలగించాలని రాజంపేట తహశీల్దాకు చరవాణి ద్వారా ఆదేశాలు ఇచ్చారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. కలెక్టర్ ఆదేశాలు కూడా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయడం చూస్తుంటే అధికారుల తీరుపైన పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇందులో పెద్ద తలకాయల ప్రమేయం ఉన్నట్లు అనుమానించాల్సి వస్తోంది.

- కత్తి రమణ (డిబిఎన్ పల్లె)

అధికారులే బాధ్యత వహించాలి

గతంలో జవాద్ తుపాను సమయంలోను, అంతకుముందు పలు దపాలు చక్రాల మడుగు నుంచి వరద పోటెత్తి మా గ్రామాన్ని ముంచింది. ప్రస్తుతం ఆక్రమణలు మరీ ఎక్కువయ్యాయి. ఇప్పుడు వరద కారణంగా మా గ్రామంలో ఎలాంటి నష్టం వాటిల్లినా ఆక్రమణలపై మేము చేసిన ఫిర్యాదులపై స్పందించని అధికారులే నైతిక బాధ్యత వహించాలి.

-కత్తి సుబ్బయ్య (డిబిఎన్ పల్లె)

చర్యలు తీసుకుంటాం

గతంలో నిర్మించిన పాత నిర్మాణాలపై లోతైన అధ్యయనం చేయాల్సి ఉంది. ఇటీవల చేపట్టిన నిర్మాణాలపై కలెక్టర్ ఆదేశానుసారం స్థానిక వీఆర్వో, సర్వేయర్‌చే పరిశీలించడం జరిగింది. డిబిఎన్‌పల్లెకు సమీపంలోని జాతీయ రహదారి వద్ద నిర్మించిన భవనం సుమారు అర సెంటు మేర వాగులో ఉన్నట్లు తెలిసింది. ఇరిగేషన్ అధికారులతో చర్చించి తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అక్రమ నిర్మాణాలపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

-సుబ్రహ్మణ్యం రెడ్డి,తహశీల్దారు, రాజంపేట

జన జాగృతి సభను విజయవంతం చేయాలి

- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో - కన్వీనర్ ఎస్. రామాంజనేయులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జులై 7న ఎంఆర్‌పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించబోయే మాదిగల జన జాగృతి సభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో - కన్వీనర్ ఎస్.రామాంజనేయులు కోరారు. ఆదివారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఎస్‌సిలలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలంటే వర్గీకరణ తప్పనిసరి అన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎ,బి,సి,డి వర్గీకరణ జరిగినట్లయితే విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో అన్ని ఉపకులాలు లాభపడతాయని తెలిపారు. వర్గీకరణ కోసం 29 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను మోసం చేస్తున్నాయని అన్నారు. వర్గీకరణ అంశంలో అన్ని పార్టీలు మాదిగలను నమ్మించి ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందాన వ్యవహరిస్తున్నాయన్నారు. మాదిగల ఆగ్రహానికి గురికాకముందే వర్గీకరణకు సహకరించి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, కో - కన్వీనర్ అశోక్ కుమార్, కోడూరు, రాజంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి గొందిపల్లి గంగాధర్, ఈశ్వరయ్య, వి.వెంకటరమణ, ఏ.శ్రీనివాసులు, వి.సుబ్బయ్య, దొరబాబు, రమణయ్య, చంద్ర, రాజేంద్రప్రసాద్ సుబ్బరామయ్య, నవదీప్, అమరావతి, పెంచలమ్మలతోపాటు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ వ్యవస్థను దెబ్బతీసిన బిజెపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దేశంలోని బ్యాంకులన్నీ కలిసి బిజెపి ప్రభుత్వ పాలనలో (2014 నుంచి డిసెంబర్ 2022 వరకు) రూ.12 లక్షల కోట్ల నష్టాలు చవిచూడటం ఆందోళనకరమైన విషయమని వికెపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ అన్నారు. 2016లో చిన్న నోట్లు రద్దు చేసి రూ. 2 వేల పెద్దనోటును ప్రవేశపెట్టినప్పుడే భారతీయ ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ రంగం కుదేలయ్యాయన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను నిర్మూలించి ప్రయివేటు కంపెనీల ఇ-వ్యాలెట్ డిజిటల్ బ్యాంకింగ్ పెంపొందించేందుకు ఒక పథకం ప్రకారం బిజెపి వ్యవహరించిందన్నారు గత 8 ఆర్థిక సంవత్సరాలలో (2014-2022) బ్యాంకుల ఎన్‌పిఎలు (నాన్ పర్ఫార్మింగ్ అసెట్ - నిరర్థక ఆస్తులు) 66.5 రూ. లక్షల కోట్లు చేరుకోవడం, ధనిక వ్యాపారుల రూ. 14.5 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ (రద్దు) చేయడంతో బిజెపి ధనిక వ్యాపారుల పార్టీ అని చెప్పేందుకు రుజువులన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయల పెట్టుబడులను అదానీ కంపెనీ వంటి ప్రయివేట్ కంపెనీలలో పెట్టించడం ఆ పార్టీ వ్యాపారుల ముద్దుబిడ్డ అని సూచిస్తోందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చెన్నకేశవులు

పోస్టల్ శాఖకే వన్నె తెచ్చారు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పోస్టల్ శాఖకే వన్నెతెచ్చిన వ్యక్తి చెన్నకేశవులని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ప్రశంసించారు. చిత్తూరు, అన్నమయ్య ఉమ్మడి జిల్లా పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన చెన్నకేశవులకు శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో పదవీ విరమణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ 1982లో పోస్టల్ శాఖలో అడుగుపెట్టిన చెన్నకేశవులు అంచెలంచెలుగా ఎదిగి తన సుదీర్ఘ ప్రయాణం లో జిల్లా సూపరింటెండెంట్ స్థాయికి చేరడం సాధారణ విషయం కాదన్నారు. తన 41 సంవత్సరాల ఉద్యోగ సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చెన్నకేశవులు తన సహ ఉద్యోగులు, కిందిస్థాయి ఉద్యోగులు, ఉన్నత ఉద్యోగుల ఆదరాభిమానాలు చూరగొన్నారన్నారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పోస్టల్ సూపరిండెంట్ లక్ష్మణ్, మదనపల్లె, చిత్తూరు పోస్టల్ ఎఎస్‌ఎపిలు నీలిమ, మల్లికార్జున, మెయిల్ వర్షర్‌లు అమర్నాథ్, రాజు, ప్రజాకవి మాజీ ఎంఇఒ పోతుబోలు రెడ్డప్ప, మాజీ జైల్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, బాస్ అధినేత పిటిఎం శివప్రసాద్, పట్టణ ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకులు, పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఒపెన్ డిగ్రీ ప్రవేశానికి గడువు పెంపు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశానికి గడువు పెంచినట్లు బిటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ డి,వెంకట శివారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లర్నర్ స్టడీ సెంటర్ లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జారీ చేసిన ప్రకటన ప్రకారం 2022-23 సంవత్సరానికి గాను బిఎ, బికాం, బిఎస్‌సి కోర్సులలో చేరుటకు ఇంటర్ రెగ్యులర్, ఓపెన్ ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు యూనివర్సిటీ అధికారులు గడువును జూలై 31 వరకు పెంచారని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గురువులతో పూర్వపు విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు, గురువుల సమ్మేళనం పూర్వ విద్యార్థులైన అల్లం అశోక్ కుమార్, బద్వేల్ మస్తాన్ భాషా, పల్లె మాధవిల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ గురువులైన కుళాయిరెడ్డి, కృష్ణయ్య, పుల్లారెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, జయరామరాజు, సాంబయ్య, రామసుబ్బన్న లకు పాదపూజ చేసి, పట్టుశాలువా, పూలమాల తో ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహూకరించారు. పూర్వ విద్యార్థుల సౌజన్యంతో రూ.2.20 లక్షలు విలువ గల చెక్కును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు విరాళంగా అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వాసులు, పూర్వ ప్రధానోపాధ్యాయులైన శంకర్రెడ్డిలను సత్కరించారు. కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు అరిగెల హరిబాబు, భీమా శ్రీధర్, నర సిం హులు, కత్తి చలపతిరావు, పివిఎ నారాయణ, మహమూద్, రఘు ప్రసాద్, అరుణ, విజయలక్ష్మి, మాలతి, శైలజ, వరలక్ష్మి, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి** : స్థానిక మండలంలోని మేడికుర్తి జడ్పి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల కలయిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 1976-77 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు దాదాపు 25 మంది కలిసి ఆత్మీయ సమ్మేళనం, పూర్వపు అనుభూతులను పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు పరిచయాలు, కుటుంబ పరిచయాలు, పూర్వపు స్థితిగతులు, ప్రస్తుత పరిస్థితులపై ఒకరినొకరు సమాచారాన్ని పంచుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పూర్వపు చదువులు పూర్వపు క్రమశిక్షణ, ఉపా ధ్యాయులపై గౌరవాలు ఉన్నంత వరకు మా అందరి జీవితాలు బాగు పడ్డా యని, ఈ ఆత్మీయ కలయికను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో పూర్వపు విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రమ్స్ బృందానికి దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల పరిధిలోని తుమ్మకుంట శ్రీసనమ్మ బళ్లారి డ్రమ్స్ గజ పూజ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగారు రాజశేఖర్ శ్రీసనమ్మ బళ్లారి డ్రమ్స్ టీంకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ కళలు, సంప్రదాయాలను గౌరవించుకోవాల్సిన ప్రస్తుత బళ్లారి డ్రమ్స్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. భవిష్యత్తులోనూ వీరికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. అనంతరం యంగ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సమాజ సేవలకు అధ్యక్షులు రాజశేఖర్‌ను బళ్లారి డ్రమ్స్ బృందం ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు 'మిట్స్'కు జెఎన్‌టియు విసి రాక

ప్రజాశక్తి-కురబలకోట

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం వారు "కాంటెంపరరీ ప్రోగ్రెషన్, చాలెంజెస్ అండ్ ఇష్యూ ఇన్ మెటల్ 3డి ప్రింటింగ్ టెక్నాలజీ పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. మిట్స్ కళాశాల, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం వారు సంయుక్తంగా ఆధ్వర్యంలో సోమవారం నుండి 23 వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనంతపురంలోని జెఎన్‌టియుఎ ఉపకులపతి ప్రొఫెసర్ జి. రంగా జనార్దన వస్తున్నారని తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

స్థాయి మరచి విమర్శలు చేస్తే సహించం

ప్రజాశక్తి-పీలేరు

తమ స్థాయి మరిచి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిపై ఎవరు విమర్శలు చేసినా ఊరుకునేది లేదని టిడిపి శ్రేణులు హెచ్చరించారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ స్థానిక శ్రీకృష్ణదేవరాయ నూనెవిత్తుల కర్మాగారం ప్రాంగణంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి, వైసిపికి చెందిన స్థానికేతర నాయకులు కొందరు తమ ఇష్టానుసారంగా భూ కబ్జాలకు పాల్పడుతూ, ఇండ్లు నిర్మించు కోవడం చట్టరిత్యా నేరమని, పీలేరు పట్టణ పరిసర ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు. వైకాపా నాయకులు సంబంధం లేని అనర్హులకు ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్లు, బోగస్ పట్టాలు ఎలా ఇప్పిస్తున్నారంటూ కిషోర్ కుమార్ రెడ్డి ఇటీవల ఆరోపించడం జరిగిందన్నారు. దానికి సమాధానంగా కొంత మంది కెవి పల్లి మండలానికి చెందిన వైసిపి నాయకులు తాము తిరుపతి రోడ్డులోని నూనెవిత్తుల కర్మాగారం ఆవరణలో కబ్జాకు పాల్పడలేదని, కొంచెం స్థలం ఎగేసి కట్టుకుంటున్నామని అనడం ఎంత వరకు సబబని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, మాజీ జడ్పిటిసి మల్లెల రెడ్డి బాషా, మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర బిసి సాధికార కమిటీ కార్యదర్శి పురం రామ్మూర్తి, మాజీ మండల అధ్యక్షులు ఎన్. అమర్నాథ్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనాథరెడ్డి, లక్ష్మీప్రసాద్ (చిన్న), నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వసంతల రాజా, యల్లెల రెడ్డెప్పరెడ్డి, పొలిశెట్టి సురేంద్ర, బబ్జిరెడ్డి పాల్గొన్నారు.

20న మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు

వేంపల్లె : క్రీడా పాఠశాలలో ప్రవేశించాలనుకొనే బాల బాలికలకు ఈ నెల 20న క్రీడా పాఠశాల పోటీ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో 20న ఉదయం 9 గంటలకు పీడీ రాజశేఖర్‌ను సంప్రదించాలని కోరారు. ఎంపికలో పాల్గొను 4వ తరగతి విద్యార్థులు ఆగస్టు 2014 నుండి జూలై 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. 5వతరగతి విద్యార్థులు ఆగస్టు 2013 నుండి జూలై 2014 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట స్టడీ, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని రావాలని సూచించారు. ఎత్తు, బరువు, స్టాండింగ్, పరుగు పందెంలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొనాలన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

నేషనల్ అకాడమీలో ఉపాధి కల్పనకు రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నాక్ ఇన్‌ఛార్జ్ రాకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిఎస్ ఎస్‌డిసి వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 60 రోజుల శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. టెన్త్ ఎస్ ఆపైన చదివిన వారు ఎం.పి.హెచ్ మెకానిక్, హెవీ మిషనరీ ఆపరేటర్ శిక్షణ ఇస్తామన్నారు. 18 నుంచి 30ఏళ్ల వయసు గలవారు ఆధార్, రేషన్ కార్డు, పదవ తరగతికి సంబంధించిన పత్రాలు, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో పులివెందుల నాక్ సెంటర్‌లో సంప్రదించాలన్నారు. వివరాలకు 9000 517637 సంప్రదించాలన్నారు.

సమస్యల వలయంలో గిరిజన 'మినీ గురుకులం'

బడి వైపు కన్నెత్తి చూడని ప్రాజెక్టు ఆఫీసర్
నైట్ డ్యూటీ చేయని ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-రాజంపేట

తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తారని కొండంత ఆశతో గురుకులానికి పంపుతున్న గిరిజన తల్లి తండ్రులకు నేడు నిరాశే మిగులుతోంది. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన గిరిజన మినీ గురుకులం నేడు సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారు. రైల్వే కోడూరు మండల పరిధిలోని అనంతరాజుపేట పంచాయతీలో గల మినీ గురుకుల గిరిజన బాలికల పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థినిలు హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేలు, పుల్లంపేట మండలాల్లో యానాదులు 30 వేలకు పైగా జీవనం సాగిస్తున్నారు. వీరి కుటుంబాల్లోని పిల్లలకు నాణ్యమైన వసతితో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో గతంలో ప్రభుత్వం మినీ గురుకులం ఏర్పాటు చేసింది. పాఠశాలలో చేరే బాలికల సంఖ్య క్రమంగా ప్రతి ఏటా పెరుగుతుంది. గురుకులంలో నెలకొన్న సమస్యలేనని .వీటిపై దృష్టి సారించి పరిష్కరించడంలో సంబంధిత అధికారులు సవతి ప్రేమ చూపుతూన్నారనే విమర్శ అధికంగా ఉంది. తాగునీరు, కరెంట్, వంటమనిషి, నర్స్ , పోషకా హార లేమి, అరకొర విద్యా బోధన, శాశ్విత హెచ్ఎం సమస్యలు గురు కులంలో విద్యార్థులకు సరైన తాగునీటిని విద్యార్థులు పొందలేకపోతున్నారు. సరైన ఫ్యాన్లు, లైట్లు లేవు. గురుకులానికి చాలా కాలంగా పర్మినెంట్ హెచ్ఎం లేక ఏళ్ల తరబడి ఇన్‌ఛార్జితోనే కొనసాగడంతో అజమాయిషీ కరువై ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుల్లో భాధ్యత కొరవడి ఇష్టారాజ్యంగా మారి వారి పిల్లల ఆలనా పాలన సైతం విద్యార్థులకు అప్పజెప్పి ముందుకు సాగుతున్నారు. పిల్లలకు సకాలంలో స్నాక్స్, పోషకాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాలుగవ తరగతి ఉద్యోగులైన వంటమనిషిలకు సరైన వేతనాలు ఇవ్వకపోవడంతో ఎవరు కూడా విధుల్లో చేరిన పదిరోజులు కూడా ఉండటం లేదు. వంట చేసే సందర్భంలో విద్యార్థులే వంట సహాయకులుగా మారడంతో వారి విద్య కుంటుపడుతోంది. కొందరు ఉపాధ్యాయుల వల్ల బాలికలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్ని సమస్యలు ఇక్కడ తిష్ట వేసినా నెల్లూరులో ఉంటున్న ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కన్నెత్తి చూడకపోవడం దారుణమని గిరిజన సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్స్

ఎస్‌టి బాలికల మినీగురుకుల పాఠశాల

లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడినప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది నైట్ వాచ్‌ఉమెన్ లు ఏర్పాటు చేయడంతో నైట్ డ్యూటీ చేయాల్సిన టీచర్స్ వాచ్ ఉమెన్‌ల పై భాధ్యత, బారం వేసి రాత్రి విధులకు డుమ్మా కొట్టడం గమనార్హం. గత విద్యా సవత్సరం నుంచి పై సమస్యలు గురుకులంలో తిష్ట వేసినప్పటికీ విద్యార్థులు సర్దుబాటు చేసుకుని విద్యాభ్యాసం కొనసాగించారు. ఇప్పుడు కూడా ఆ పరిస్థితి కనబడుతుంది.. ఇప్పటికైనా ఇక్కడ నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాలికల తలితండ్రులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు

గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తక్షణమే శాశ్వత ప్రాతిపదికగా పరిష్కరించాలి. అక్కడ ఖాళీ గా ఉన్న పోస్ట్ లు వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు పని భారం లేకుండా, భద్రత కల్పించాలి. పోషకాహారం అందివ్వడంతో పాటు ఉపాధ్యాయుల ఇష్టారాజ్యంకు ఫుల్ స్టాప్ పెట్టాలి. లేకపోతే విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి ఆందోళనలు చేపడతాం.

- జలకం శివయ్య, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

గిరిజన మినీ గురుకులంలో అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయి. నెల్లూరు ఐటిడిఎ పరిధిలో ఉంది కాబట్టి అడ్మిషన్ అంతా వారి ఆధ్వర్యంలో ఉంటుంది. ఇక్కడి నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

- అబ్బా సలాం, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : ఆర్ఆర్

ప్రజాశక్తి-చిన్నమండెం

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రాబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలో బాదుడే బాదుడు, ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనపై ప్రజలు విసుగు చెందారని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఇదేంఖర్మ కార్యక్రమంలో రమేష్‌కుమార్‌రెడ్డి

ముస్లిం మైనార్టీలను ఉద్దేశించిన మాట్లాడుతూ టిడిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు. 2018-19లో రూ.1140 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతిల వివాహాలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చెల్లించిందన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలి వారిని ఓటు బ్యాంకు చూసుకున్నారే తప్ప వారి అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. నియోజకవర్గంలో ముస్లింలు అధికంగా ఉన్నారని వారి ఆర్థిక స్థితిగతులు పరిశీలించడానికి తాను ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వారికి ప్రభుత్వం ఎలాంటి సదుపాయాలు కల్పించాలి, ఇప్పటి వరకు ప్రభుత్వం ఏమి సహాయం చేసింది అనే విషయాలు కూలంకషంగా తెలుసుకున్నట్లు చెప్పారు. చాకిబండ పంచాయితీలో అభివృద్ధి శూన్యం మని వైసిపి అధి కారం లోకి వచ్చినప్పటి నుంచి పంచా యితీలో ఒక్క మీటర్ రోడ్ కూడా వెయ్యలేదన్నారు. చంద్రబాబు రూపొందించిన మిని మేనిఫెస్టోతో వైసిపిలో వణుకుపుడుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లం నరసింహారెడ్డి, చాకిబండ గ్రామ అధ్యక్షులు అమానుల్లా, అల్లా బకాశ్, జయశంకర్, ఖాదర్‌బాషా, ఆర్షద్, చిన్నపరెడ్డి, మన్నేరు ,రమణ, ముబారక్, జగ్గయ్య, ఖదీర్, ,దేవగోపాల్ నాయుడు, రాజ, హనుమంతు నాయుడు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

గ్లోబల్ హాస్పిటల్ ఆర్థోపెడిక్స్, అప్తామా లజీ మదనపల్లి వారి ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ శాశ్వత మోకాలు, తుంటి మార్పిడి నరాలు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ అవి నాష్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఆదివారం పట్టణంలోని కొండా నరేంద్ర రెసిడెన్సీ, కల్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. మోకాలు, తుంటి మార్పిడి నరాలు శస్త్ర చికిత్స నిర్వహిం చడం తో 220 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 80 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.డాక్టర్ అవినాష్ మాట్లా డుతూ మోకాలు, తుంటి మార్పిడి నరాలు శస్త్ర చికిత్సకు మరో 90 మంది వచ్చారు నార్మల్ చెకప్ కు వచ్చిన మరో 50 మంది కూడా వైద్య సేవలు తోపాటు మందులు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్య క్రమంలో డాక్టర్ కొండా నరేంద్ర వైద్యులుకు సహాయ సహకారాలు అందించారు.

రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

హంతకులను వెంటనే శిక్షించాలి

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలం కేంద్రంలో ఆదివారం టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు పాలగిరి సిద్దా అధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ మాట్లాడుతూ ఈ నెల 16న రేపల్లె నియోజక వర్గం చెరుకుపల్లి మండలం రాజోలులో వైసిపి గంజాయి అల్లరిమూకలు అమర నాథ్ అనే బిసి బాలుడిని సజీవదహనం చేశారని, దీని పైన హంతకులు నీ వెంటనే శిక్షించాలని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో కట్టా హరి, చెన్నక్రిష్ణ, వెంకటస్వామి, కెవి రమణ, రెడ్డప్ప, ముత్తుకూరు మౌలా, ఎం.సుధాకర్‌నాయుడు, కాలామహేష్, సుధాకర్ నాయుడు, చాన్‌బాషా, జహీర్, శంకర్ నారాయణ, నారాయణా స్వామీ, జి.రవి, తంబాల శివన్న, ఇమామ్‌బాషా, అంగడి రమణప్ప, భాస్కర్ నాయుడు, వేమూరి రెడ్డప్ప, గంగాదేవి, గంగాద్రి, మురళి, గౌతం, షామీర్, రసూల్, నాగేంద్ర, సైపుల్లా, బషీర్ పాల్గొన్నారు.

తిరువణ్ణామలైకి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ఆర్‌టిసి వన్ డిపో నుంచి తిరువణ్ణామలైకి జూలై 2న ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు శనివారం డిపో మేనేజరు వెంకట రమణారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ తిరువణ్ణామలై గిరిప్రదక్షిణకు ఆర్‌టిసిలో బస్సుల రిజర్వేషన్ కల్పించామని రెండు అల్ట్రాడీలక్స్ బస్సులు, ఎక్స్‌ప్రెస్ బస్సు లు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోనే సౌకర్యం కల్పించామన్నారు. పోనురాను అల్ట్రాడీలక్స్‌కు రూ.805, ఎక్స్‌ప్రెస్‌కు రూ.670 చార్జీ నిర్ణయించామన్నారు. శాటిలైట్ లాంచింగ్ సందర్శన కోసం జూలై మాసంలో శ్రీహరి కోటకు ప్రత్యేక బస్సులు పంపుతున్నాట్లు తెలిపారు. శాటిలైట్ లాంచింగ్ తరువాత పులికాట్ సరస్సు, చెంగాలమ్మ గుడి దర్శించుకుని బస్సు మదనపల్లె చేరుతుందని డిఎం తెలిపారు. ఇందుకు ఆర్‌టిసిలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రాడీలక్స్ బస్సులు నడుపుతున్నామన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

అప్పుల బాధ భరించలేక, తన పిల్లలను చదివించలేనన్న బెంగతో ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘ టన ఆదివారం మండల పరిధిలోని పెట్టావాండ్లపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన గోపాల్ కుమారుడు కే.నరసింహులు(52) బండపని కార్మికుడిగా, వ్యవసాయ రైతుగా జీవనం సాగి స్తున్నాడు. తన నాలుగు ఎకరాల పొలంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా టమోటా పంటను సాగుచేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో రూ.10 లక్షల వరకు పలువురి వద్ద అప్పులు చేశాడు. అయితే పంటకు సరైన ధర లేకపోవడంతో నష్టాలను చవిచూశాడు. అంతేకాకుండా రూ.5 లక్షల మేరా అప్పులు మిగిలి పోవడంతో వెంటనే చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇదిలా ఉండగా చిన్న కుమారుడు దిలీప్ ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. కుమారుడిని ఇంజనీరింగ్ లో చేర్పించాల్సి ఉంది. తీవ్రమైన ఆలోచనలతో కుమారుడుని చదివించలేనని, కుటుంబాన్ని పోషించలేనన్న మనస్తాపంతో ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన భార్య పద్మావతి, పెద్ద కుమారుడు లోకేష్ హటాహుటినా అతన్ని మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి ఆటోలో తరలించారు. చికిత్స అనంతరం కోలుకుంటున్నారు.

నేడు కలెక్టరేట్‌లో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం పది గంటలకు 'జగనన్నకు చెబుదాం- స్పందన' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహ స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలిని పేర్కొన్నారు.

'వెల్ విషర్స్' ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఫాదర్స్ డే సంద ర్భంగా మదనపల్లె వెల్ విషర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో ఆదివారం రక్త దాన శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో 30 మంది వెల్ విషర్స్ సభ్యులు రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయుటకు రక్తదాతలు, దేశ వ్యాప్తంగా రక్తదాతల వివరాలు కల్గిన ఫ్రెండ్స్ టు సపోర్ట్ యాప్ నందు తమ పేరుని నమోదు చేసుకోవాలసింది గా వెల్ విషర్స్ నిర్వాహకులు గిరీష్ కోరారు. ఈ శిబిరం లో డా.అమరావతి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వెల్ విషర్స్ సభ్యులు మంజునాథ్, గిరీష్, చంద్రశేఖర్, అరుణ్ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

20 కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న తులసిరెడ్డి

20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లె నుంచి 20 కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి మాట్లాడుతూ వైసిపి నవరత్నాలు, టిడిపి సూపర్‌సిక్స్ పథకాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా ఆరు సూత్రాలు ప్రవేశపెట్టి ఇది అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తానని ప్రచారం చేశారు. దీనివల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని ఆయన అన్నారు. కరెంటు తీగలు ముట్టుకుంటే షాక్ కొట్టడం సహజం కానీ వైకాపా పాలనలో కరెంట్ బిల్లు ముట్టుకుంటేనే షాక్ కొడు తుందని ఆయన ఎద్దేవా చేశారు. విద్యుత్ చార్జీలతో పాటు కస్టమర్ చార్జీలు, స్థిర చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు విద్యుత్ సుంకం ఇలా రకరకాల చార్జీలతో విద్యుత్ వినియోగదారుల మీద అదనపు భారం పడుతుందన్నారు. డిసిసి ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మన్సూర్‌అలీఖాన్ మాట్లాడుతూ దేశంలో రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో యాత్ర విజయవంత మైందని అందువల్లే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిం దన్నారు. కార్య క్రమంలోమైనార్టీ అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, డీలిగేట్ ఎస్ఎండి గౌస్, గోల్డ్ అల్లాబకాష్, మన్సూర్ అలీ ఖాన్, ఖదీర్ మహియా భాష మైనార్టీ సెక్రటరీ, నరసింహారెడ్డి, రఫీ అమర్, ఉత్తన్నా, వినయ్, శివ, వెంకటేశ్వర్లు, ఓబులేసు, ఎం.గంగాధర, రమణ, రోశయ్య, ఆంజనేయులు, గంగయ్య పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రెండు స్కూటర్లు ఢీ : ఒకరి మృతి

ప్రజాశక్తి-రామాపురం

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని మండలం లోని నల్లగుట్టపల్లి పంచాయతీ బిసి కాలనీ సమీపంలో ఉన్న ఇటికల ఫ్యాక్టరీ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్లు ఢీకొని తిరపతి వెంకటరమణ(65) అనే వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి వెంకటరమణ రామాపురం నుంచి బిసి కాలనీ సమీ పంలో ఉన్న సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీ సమీపంలో బ్రిక్స్ ఫ్యాక్టరీ దగ్గరికి వెళ్ళాలనిస్కూటర్ లో వస్తూ రైట్ సైడ్ తిరగడంతో రామపురం నుంచి రాయ చోటి వైపు వెనుక వైపు వస్తున్న ద్విచక్రవాహనం ఢీ కొనడంతో వెంక టరమణ మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి స్థాని కులు చేరుకొని చికిత్స నిమిత్తం వెంకటరమణ 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు చెందాడని తెలి పారు. మరో వ్యక్తి చికిత్స కోసం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ఈ మేరకు రామాపురం పోలీసులు కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువతిని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దళిత యువతిపై ప్రేమ పేరుతో వంచన చేసి ఆమె పైన అత్యాచారం చేసిన యువకుడిని అరెస్టు చేసినట్లు టూ టౌన్ సిఐ మురళీ కృష్ణ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీకి చెందిన ఒక అగ్రవర్ణ కులానికి చెందిన యువకుడు ఒక దళిత యువతిని ప్రేమపేరుతో వంచన చేసి ఆమెపైఅత్యాచారం చేసి చివరకు కుల వివక్షతో యువతిని పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడని తెలిపారు. ఆ యువతి న్యాయం కోసం మదనపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా యువతి ఇచ్చిన ఫిర్యాదు పై మోసం, అత్యాచారం సెక్షన్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్‌పి ఆర్.గంగాధర్ రావు దర్యాప్తు నిమిత్తం ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పి ఎన్.సు ధాకర్‌ని నియమించారు. నిందితుడిపై నేరం నిర్ధారణ అయినందున మదనపల్లి టౌన్ టిటిడి కల్యాణమండపం వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కలికిరి

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలికిరి పట్టణంలో చోటు చేసుకుంది. కలికిరి బీడీ కాలనీకి చెందిన శ్రీనివా సమూర్తి (44) తాగుడుకు బానిసై కుటుంబం సలహాలతో మనస్థాపం చెంది మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. స్థానికులు గమనించి కలికిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ రహీముల్లా, ఏఎస్ఐ మధుసూదనా చారి పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా ఒళ్లంతా కుళ్ళిపోయి, నల్లగా మాడిపోయి దుర్వాసన వస్తు గుర్తు పట్టలేని స్థితిలో ఉండడంతో మొదట గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యపై కేసు నమోదు చేశారు. తరువాత చనిపోయిన వ్యక్తి ఫోటోలు వివిధ వాట్సప్ గ్రూపులో పెట్టి విచారించగా మృతుని సోదరుడు శివయ్య పోలీసుల దగ్గరికి వచ్చి చనిపోయిన వ్యక్తి అతని సోదరునిగా గుర్తించి ఇంట్లో మనస్పర్థలు రావడం వలన పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఆత్మహత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం శివ పరీక్షలు నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

-ఆరుగురు కూలీలు అరెస్టు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనంను స్వాధీనం చేసుకొని, ఆరుగురు కూలీలను అరెస్టు చేసిన సంఘటన వాల్మీకిపురంలో చోటు చేసుకొంది. రాయచోటి డిఎస్‌పి మహబూబ్‌బాషా తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం మండలంలోని విఠలం గ్రామ సమీపంలోని శ్రీవారి పాదాల గుడివద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అదే సమయానికి తిరుపతి నుండి మదనపల్లె వైపు వెళ్తున్న ఇన్నోవా వాహనం వేగంగా వెళ్లడంతో వాల్మీకిపురం ఎస్ఐ నాగేశ్వరరావ్, సిబ్బందితో కలసి వెంబడించి అడ్డుకోగా డ్రైవర్ పరరాయ్యాడు. వాహనంలో ఉన్న రూ.1,52 లక్షలు విలువ చేసే మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఆరు మంది ఎర్రచందనం కూలీలను అరెస్టుచేసి, ఇన్నోవా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో తమిళనాడు రాష్ట్రం తిరువన్నామలై ప్రాంతానికి చెందిన విమల్ రాజ్(28), కేసవన్(30), రాజేంద్రన్(31), రజిత్‌కుమార్ రాజశంకర్(24), తిరుపతి(41), గోవిందరాజ్(29)లు కలిసి శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం దుంగలను అక్రమంగా బెంగళూరు సమీపంలోని కటికనహళ్లికి తరలిస్తుండగా దాడి చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండు నిమిత్తం కోర్టుకు హాజరుపరిచామన్నారు. ఎర్రచందనంతో సహా నింధితులను పట్టుకున్న ఎస్ఐ నాగేశ్వర రావు, సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు. కార్యక్రమంలో సురేష్ కుమార్, అదనపు ఎస్ఐ క్రిష్ణమూర్తి, సిబ్బంది మోహన, రెడ్డిప్రసాద్, వెంకటేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టయిన నిందితులు, స్వాధీనం చేసుకున్న దుంగలు వాహనంతో డిఎస్‌పి,సిబ్బంది